జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 187 విశాఖపట్నం | బుధవారం 08 మార్చి 2023 | 8 పేజీలు | వెల : 5.00

# మహిళామణులను ఘనంగా సన్మానించిన స్నేహ గ్రూప్...












హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్నేహా గ్రూప్ ఆధ్వర్యంలో సమాజసేవకు అంకితమైన, అత్యున్నత స్థితిని అధిష్టించిన మహిళా మణులకు ఘనంగా సన్మానించి అవార్డులు అందజేశారు. ఏజీ ఆఫీస్ ఎదురుగా ఉన్న సామ్రాట్ కాంప్లెక్స్ లోని డిక్కీ హాల్ ఫోర్త్ ఫ్లోర్ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు అధ్యక్షతన వహించగా,ముఖ్య అతిధిగా డిప్యూటీ మేయర్ ఎం. శ్రీలతా శోభన్ రెడ్డి హాజరయ్యారు. ఉమెన్ ఆఫ్ సబ్స్టాన్స్ అవార్డీలుగా ప్రముఖ సైకాలజిస్ట్ డా.చిన్మయి తమ్మారెడ్డి, మేజర్ జయసుధ,సోషల్ యాక్టివిస్ట్ జి.రోజీ, అడ్వకేట్ అండ్ రైటర్ మిసెస్ ఎన్. నర్మద నోములతో పాటూ ఇన్నర్ వీల్ డిస్ట్రిక్ట్ చైర్మన్ మిసెస్ లీలా చంద్వానికి డా.కె శివభాగ్యారావు ఐఆర్ఎస్ వీఆర్ఎస్ అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా జి హెచ్ ఎం సి డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి మాట్లాడుతూ తాను చదువుకునే అప్పటి నుండే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని,తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించాక మొదటి డిప్యూటీ మేయర్ పదవిని తాను చేపట్టటం సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు కి కృతజ్ఞతలు తెలిపారు. పని చేయడానికి వయసు ఎప్పుడూ అడ్డంకి కాదని, పురుషులతో సమానంగా నేడు మహిళలు ముందుకు వెళుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ప్రతీ పథకం మహిళలకు ఉపయోగపడేలా ముడిపడి ఉండేటట్టు ముఖ్యమంత్రి పథకాలను రూపొందించారన్నారు. తాను మధ్యతరగతి మహిళనే అని కష్టపడితే సాధించలేనిది ఏది లేదనడానికి అవార్డులు అందుకుంటున్న మహిళలే నిదర్శనం అని అన్నారు.

**స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ...**

మహిళ లేకపోతే ప్రపంచమే లేదని,ప్రపంచాన్ని తీర్చిదిద్దే బాధ్యత కూడా మహిళలదే అన్నారు. జనాభాలో మహిళలు ఎంతభాగం ఉన్నారో వారికి ప్రతిఫలాలు కూడా అంతే శాతం లో దక్కాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలకు గౌరవం దక్కినప్పుడే మహిళలకు నిజమైన న్యాయం జరిగినట్లు అన్నారు. స్నేహ సంస్థలలో మహిళలకు సముచిత స్థానం కల్పించామని, సమాజానికి సేవ చేస్తున్న ప్రతీ మహిళను గౌరవించుకోవడం మన ధర్మం అన్నారు. ఎవరైనా సరే సమాజ శ్రేయస్సు కోరి సమస్యల ప్రక్షాళనకు ముందుకు వచ్చే వారికి మాస్టర్ కి ఛానల్ తోడ్పాటునందిస్తుందని అన్నారు. **(మిగతా 2లో..)**




## న్యాయవ్యవస్థ ప్రమాదంలో ఉంది: రాహుల్ గాంధీ




లండన్ :ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రజాస్వామ్య మరమ్మత్తు కోసం ప్రతిపక్షాలన్నీ ఐక్యం కావాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బ్రిటన్‌లో రాహుల్ పర్యటన ముగింపు సందర్భంగా లండన్‌లోని చతం హౌస్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భారత్‌లో బిజెపి శాశ్వతంగా అధికారంలో ఉంటామని భావిస్తోందని, కానీ అందులో నిజం లేదని, అలాని కాంగ్రెస్ పోతుందని అర్థం కాదని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎక్కువ కాలం కాంగ్రెస్ పార్టీయే అధికారంలో ఉందని అన్నారు. బిజెపి అధికారంలోకి రాకముందు తాము పదేళ్లు అధికారంలో ఉన్నామని, బిజెపి 2014లోనే అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇజ్రాయిల్ స్పై వేర్ పెగాసెస్ గురించి ప్రస్తావిస్తూ.. ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు పెగాసెస్‌ను వారి ఫోన్‌లలోకి చొప్పించారని అన్నారు. తాము అధికారంలో ఉంటే గ్రామీణ ప్రాంతాలపైనే దృష్టిసారిస్తామని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్నందునే కాంగ్రెస్ పోయిందనేది అవాస్తవమని పునరుద్ఘాటించారు. భారత ప్రజాస్వామ్యంలో తీవ్ర సమస్య ఉందని కాంగ్రెస్‌తోపాటు విదేశీ మీడియా సైతం హైలెట్ చేస్తోందని అన్నారు. ప్రస్తుతం భారత్‌లో పత్రికా, న్యాయవ్యవస్థ, పార్లమెంటు, ఎన్నికల సంఘం ఒత్తిడికి గురవుతున్నాయని, ప్రమాదంలో ఉన్నాయని అన్నారు.

## మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ రాజీనామాలకు రాష్ట్రపతి ఆమోదం



ఢిల్లీ: ప్రజాపాలన ప్రతినిధి: ఆప్ నేతలు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్ ఇటీవల మంత్రి పదవులకు రాజీనామాలు చేసిన విషయం తెలిసిందే. ఇద్దరు మంత్రుల రాజీనామాలను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారని హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. పలు అవినీతి ఆరోపణల నేపథ్యంలో ఇద్దరు మంత్రులు తమ పదవులకు రాజీనామాలు చేయగా.. ఢిల్లీ ఎల్‌జీ సక్సేనా ఆమోదం కోసం ఈ నెల 1న రాష్ట్రపతికి పంపారు. ఈ మేరకు రాజీనామాలను ఆమోదించినట్లు హోంశాఖ వెల్లడించింది. అదే సమయంలో కేబినెట్‌లోకి అతిషి, సౌరభ్ భరద్వాజ్‌లను తీసుకునేందుకు కేజ్రీవాల్ సర్కారుకు అనుమతి లభించింది. ఇదిలా ఉండగా.. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న సిసోడియాను విచారించేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టు అనుమతి తీసుకున్నది. ఈ క్రమంలో ఆయనను విచారించేందుకు తిహార్ జైలుకు చేరుకున్నది.




## హెూలి రోజున దేశం కోసం పూజ చేస్తాను : ఢిల్లీ సిఎం

న్యూఢిల్లీ :ప్రజాపాలన ప్రతినిధి: హెూలి రోజున దేశం కోసం తాను ప్రార్థన చేయనున్నట్లు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవా ల్ వెల్లడించారు. మనీష్ సిసోడి యా, సత్యేందర్ జైన్‌లను ప్రధాని అన్యాయంగా సిబిఐ డిపార్టు మెంటు చేత అరెస్టు చేయించారని కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో దేశంలోని పరిస్థితు లు చాలా అధ్వాన్నంగా మారాయ ని ఆయన ఆందోళన వ్యక్తం చేసన్తూ.. మంగళవారం ఓ వీడి యోను విడుదల చేశారు. ఈ వీడియోలో 'ప్రభుత్వ పాఠశాల లు, ఆసు పత్రులు ఎంత అధ్వా న్నంగా ఉన్నాయనేది అందరికీ తెలుసు. కానీ ప్రభుత్వ పాఠశాల లను, ఆసుపత్రులను మెరుగుపరి చిన ఇద్దరు వ్యక్తులు మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్‌లు జైలులో ఉన్నారు. ప్రజలకు మంచి విద్య, వైద్య సదుపా యా లు కల్పించే వారిని ప్రధాని జైలులో పెట్టి.. దేశాన్ని దోచుకునే వారిని ఆదుకునేందుకే ప్రధాని ప్రయత్నించడం ఆందోళన కలిగిస్తుంది. అందుకే రేపు హెూలీ రోజున నేను దేశం కోసం ప్రార్థిస్తాను. ప్రధాని నరేంద్రమోడీ చేస్తున్నది తప్పు అని మీరు అనుకుంటే మీరు కూడా హెూలి తర్వాత అయినా దేశం గురించి ప్రార్థన చేయండి అని నేను కోరుతున్నాను' అని ఆయన అన్నారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం (08.03.2023) సందర్భంగా గౌరవనీయ ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ సందేశమిస్తూ "అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ మహిళలు అందరికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేస్తున్నాను. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా మహిళలు అందరూ ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు.మన దేశంలోని మహిళలు దేశ నిర్మాణంలోనూ, జాతీయ సమగ్రత, శాంతి, సామరస్యాన్ని నిలబెట్టడంలో ఎల్లప్పుడూ గొప్ప పాత్ర పోషిస్తూ వచ్చారు. మహిళలు ఎప్పుడూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారు.మన సమాజంలోనూ, కుటుంబ సంప్రదాయాలలోనూ, ఇంకా అనేక రంగాలలో మహిళలు తిరుగులేని నాయకత్వ పాత్ర పోషిస్తున్నారు. స్త్రీలు సహనం, ఓర్పుకి మారుపేరు. కుటుంబ వ్యవస్థలో సమ బాధ్యతలను నిర్వహిస్తారు, అందుకే వారిని ఆకాశంలో సగ భాగం అని కూడా అంటారు."అని ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ అన్నారు..



# మహిళామణులను ఘనంగా సన్మానించిన స్నేహ గ్రూప్...
















(మొదటిపేజీ తరువాయి)

ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న ప్రతీ ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి ని స్నేహ సంస్థల తరపున ఘనంగా సన్మానించారు. అనంతరం ఇన్నర్ వీల్ సంస్థ వారు డాక్టర్ కటికల శివ భాగ్యారావు ను, స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మా శర్మ తో పాటు అవార్డు అందుకున్న వారందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో వి ఎల్ సి సి, క్రైరా తదితర సంస్థలు పాల్గొని అవార్డులు అందుకున్న మహిళలను తమ సంస్థ తరపున సన్మానించారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా ఎస్డీఈ, బీఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎస్ డి ఈ మరియు, స్నేహ సంస్థల హెచ్ఆర్ ఎమ్.పద్మా శర్మ వ్యవహరించగా, ఈ కార్యక్రమంలో స్నేహ సంస్థల ఉద్యోగినిలు, పలు రాష్ట్రాల నుండి మహిళలు, కల్చరల్ యాక్టివిస్ట్ లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని రావణ కాష్టంగా చేసిన జగన్ ప్రభుత్వం: జీవి ఆంజనేయులు, డాక్టర్ అరవింద్ బాబు



పల్నాడు జిల్లా. నరసరావుపేట .మార్చి 7 (ప్రజాపాలన ప్రతినిధి)పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, నరసరావుపేట టిడిపి ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు మంగళవారం ఇటీవల వైసిపి నాయకుల దాడిలో గాయపడి నరసరావుపేట ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ పల్నాడు జిల్లా, వినుకొండ నియోజకవర్గం, ఈపూరు మండలంలోని, ఇనుమెల్ల గ్రామంలో కూలి పనులు చేసుకునే కుటుంబం పై, వైసీపీ వారు మరణ ఆయుధాలతో విచక్షణ రహితంగా దాడులు చేయటం దారుణమన్నారు. ఆడవాళ్ళని కూడా చూడకుండా, బట్టలిప్పదీసి కొట్టడం చాలా అవమానకరం అన్నారు. చిన్న పిల్లల్ని కూడా కొట్టారంటే, ఈ రాష్ట్రం ఎటు పోతుందో అర్థం కావట్లేదన్నారు, పోలీస్ శాఖ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి దోషులను శిక్షించాల్సింది పోయి, పోలిసు వారే బాధితుల పై కూడ కేసులు పెడతామని చెప్పడం చూస్తుంటే ఈ రాష్ట్రం లో రాజారెడ్డి రాజ్యాంగం ఎలా అమలు అవుతుందో అర్థం అవుతుందన్నారు. ఇటీవల పల్నాడు జిల్లాలో టిడిపి కార్యకర్తల పై అనేక దాడులు చేస్తున్నారని, ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జిల్లా ఎస్పీ స్పందించి బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజకీయాలకు, కులమతాలకు, ప్రాంతాలకు అతీతంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారని, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని రావణ కాష్టం గా చేశారని పేర్కొన్నారు. ఈ రాష్ట్రాన్ని గంజాయి మాఫియాగా, గన్ మాఫియాగా మార్చాలని వైసిపి ప్రభుత్వ ప్రయత్నిస్తుందని విమర్శించారు. అనంతరం ఇటీవల వైసిపి వారి దాష్టీకానికి గురైన కేసానపల్లి గ్రామస్తులు నరసరావుపేట సబ్ జైల్లో ఉన్న వారిని పరామర్శించారు. కక్షపూరితంగా రాజకీయాలు చేయడం ప్రజాస్వామ్యంలో సరైంది కాదని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై రాజీలేని పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొట్టిపాటి జనార్దన్ బాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, జిల్లా కార్యనిర్వక కార్యదర్శి కోసూరి వీరరాఘవులు, హెచ్ ఆర్ డి సభ్యులు వల్లేపు నాగేశ్వరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల పాలిటెక్నిక్ కాలేజీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



బాపట్ల, ప్రజాపాలన ప్రతినిధి: బాపట్ల పాలిటెక్నిక్ కాలేజీ నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ టి.రాజేంద్రప్రసాద్ పాల్గొని ఆయన మాట్లాడుతూ బాలికలందరూ బాగా చదివి కాలేజీ యాజమాన్యం కల్పించే సదుపాయాలని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయునిలుఅమిరిసెట్టీ రమాదేవి, (గవర్నమెంట్ బాలికల ఉన్నత పాటశాల,బాపట్ల) వై.సత్యవతి (ఏ వి వి హై స్కూల్ ) శ్రీమతి బి. రాజశ్రీ పాల్గొని వారు మాట్లాడుతూ బాలికలందరూ ఉన్నత చదువులు చదివి సమాజాభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులను ఘనంగా శాలువా , పూల దండలు, జ్ఞాపికలు తో సత్కరించారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కోవాలని, చదువులలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

## కొమ్ము వారి వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న స్నేహ సంస్థల చైర్మన్ డా. కటికల శివ భాగ్యారావు




రాజమహేంద్రవరం:ప్రజాపాలన ప్రతినిధి: అమెరికాలో స్థిరపడిన రాజమహేంద్రవరం కి చెందిన కొమ్ము జేమ్స్ సుందరమ్మ దంపతుల కుమారుడు కొమ్ము డస్టన్ వివాహ వేడుకలు మంజీర సరోవర్ ప్రీమియర్లో సోమవారం ఘనంగా జరిగాయి. డస్టన్ తో పెళ్లికూతురు మౌనిక వివాహ రిసెప్షన్ వేదికపై బంధుమిత్రులు కుటుంబ సభ్యులు, అమెరికా స్నేహితులు రంగురంగుల కాకర్స్ తో ఘనంగా ఆహ్వానించారు. ఈ వేడుకల్లో స్నేహ గ్రూప్ ఆఫ్ ఆర్గనైజేషన్ చైర్మన్ మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ కటికల శివ భాగ్యారావు పాల్గొని నవ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ప్రేమ అభిమానాలతో చిరకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ డిస్టిక్ గవర్నర్ శ్రీ శాంతి అఫీషియల్ విజిట్



విజయవాడ: లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ ఆధ్వర్యంలో ఈరోజు డిస్టిక్ గవర్నర్ శ్రీ శాంతి అఫీషియల్ విజిట్ కార్యక్రమం క్లబ్ అధ్యక్షులు బంక సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో చిట్టి నగర్ మహాలక్ష్మి అమ్మవారి గుడి లో అమ్మవారి దర్శనం పూర్ణకుంభ స్వాగతం తో ఏర్పాటు చేయడం జరిగినది. డిస్టిక్ గవర్నర్ శ్రీ శాంతి క్లబ్ నాయకులందరూ కలిపి కార్ల ద్వారా ర్యాలీగా చిట్టినగర్ నుండి లైన్స్ ఆఫీస్ వరకు నిర్వహించి అక్కడినుండి గవర్నర్ క్లబ్ మెంబర్స్ తో పర్సనల్గా ప్రతి ఒకరితో పేరుపేరునా మాట్లాడుతూ క్లబ్బును సేవా కార్యక్రమాల ద్వారా ముందుకు తీసుకెళ్తున్నటువంటి క్లబ్ సభ్యులను అభినందించడం జరిగింది అనంతరం క్లబ్ యొక్క సేవా కార్యక్రమంలో భాగంగా మహిళా దినోత్సవ సందర్భంగా ట్రస్ట్ వారు నిర్వహిస్తున్నటువంటి కుట్టు మిషన్ కార్యక్రమంలో నేర్చుకున్నటువంటి పిల్లలకు ప్రత్యేకమైనటువంటి శ్రద్ధతో ముప్పై మంది మహిళలకు కుట్టు మిషన్లను ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు వెల్లంపల్లి శ్రీనివాస్ వారి చేతుల మీదుగా మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగినది వీరు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ వారు ఓన్ టౌన్ ప్రాంతంలో గత ఇరవై ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఓన్ టౌన్ లో మంచి క్లబ్ గా గుర్తింపు పొందారని ఆయన కొనియాడారు క్లబ్బు సభ్యులందరూ ఒక తాటిపై ఉండి క్లబ్ యొక్క సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనంద దాయకమని ముప్పై మంది మహిళల కు కుట్టు మిషన్లు అందజేయడం గొప్ప సేవా కార్యక్రమం అని అలాగే వీరి దగ్గర ట్రైనింగ్ పొందుతున్నటువంటి మహిళలు వారి యొక్క ఆర్థిక స్తోమతను పెంచుకోవాలని వెల్లంపల్లి శ్రీనివాస్ తెలియజేశారు శిక్షణ పూర్తిచేసిన మహిళలకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీడర్స్ ఆంజనేయులు ప్రసాద్ లైన్ ఎన్వి రావు లయన్ నమ్మి అప్పారావు లైన్ బి ఎస్ కే పట్నాయక్ లైన్ నల్లాని సూర్యారావు జోన్ చైర్పర్సన్ బేవర్స్ సూర్యనారాయణ రావు డాక్టర్ రవీందర్ నాథ్ క్లబ్ కార్యదర్శి రాజగిరి సోమేశ్వరరావు కోశాధికారి ఎస్ ఈశ్వరరావు బిరం శ్రీనివాసరావు ప్రసన్నాంజనేయులు ఏడుకొండలు వేముల వెంకట్రావు పెంటి నాగరాజు బేస్ కటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## టిడిపి నుంచి వైసీపీలోకి వలసల జోరు



ఏర్పేడు ప్రజాపాలన ప్రతినిధి:ఏర్పేడు మండలం మోదుగులో పాల్యం గ్రామ పంచాయతీలోని మాజీ సర్పంచ్ రంగయ్య గత 40 సంవత్సరాలు నుంచి టీడీపీ నాయకులుగా మోదుగులపాలెం గ్రామంలో కీలకపాత్ర వహించారు .అతను జగన్ యొక్క సంక్షేమ పథకాలకు ముగ్ధులై తన కుమారుడైన శశి అనే తన అబ్బాయికి సచివాలయంలో ఉద్యోగం వచ్చిందని జగన్ పరిపాలన మెచ్చుకొని టిడిపి నుంచి వైసీపీలోకి చేరమని ఎమ్మెల్యే సమక్షంలో మధుసూదన్ రెడ్డి రంగయ్యకు కండువాగప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రంగయ్య రంగయ్యను వైసీపీలోకి రావడానికి కారకులైన కార్యకర్తలు అయినటువంటి రాజేంద్రన్, రెండో వార్డ్ మెంబర్ సుందరయ్య ,ఏర్పేడు మహిళా అధ్యక్షురాలు మంచు సురేఖ, కోఆర్డినేటర్ శ్రీహరి, గుండాల చంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



పల్నాడు జిల్లా. సత్తెనపల్లి. మార్చి 7 ( ప్రజా పాలన ప్రతినిధి) దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా హక్కులు సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించటం జరిగిందని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఉమ్మడి గుంటూరు జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. మంగళవారం సత్తెనపల్లి మండలం కట్టమూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో మహిళలకు ఉన్నటువంటి హక్కులు అవకాశాలు సాధికారత సాధించాలంటే సాంఘిక ఆర్థిక సాంస్కృతిక రంగాలలో అభివృద్ధిని సాధించాలని, అదేవిధంగా విద్య, ఉపాధి అవకాశాలు పురుషుడితో సమానంగా పొందాలని వారన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మహిళా సాధికారత, హక్కులు, అవకాశాలు గురించి పొందుపరిచారని ఈ క్రమంలోనే మహిళలకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని వారు అన్నారు. స్త్రీ విముక్తి కోసం పనిచేసిన వ్యక్తి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పురుషులతో సమాన హక్కులు ఉండాలని, విద్య, ఉపాధి రంగాలలో సమాన అవకాశాలు ఉండాలని, ఆలోచనలోనూ, పనిలోనూ అన్ని విధాలుగా స్త్రీకి సమాన గౌరవం కావాలని చెప్పినటువంటి మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని చిన్నప్ప అన్నారు. ఈ కార్యక్రమంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సెరాబంధి, అంగనవాడి సిబ్బంది జి రాణి, మేకరాణి, హైమావతులు పాల్గొన్నారు. సదస్సు అనంతరం అంగనవాడి టీచర్లకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొన్నారు.

## పేర్నాటిని గెలిపిస్తే, సేవా గుణాన్ని సన్మానించినట్లే: వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం.వెంకటేష్



చీరాల, మార్చి 07, ప్రజాపాలన : సామాజిక సేవా దృక్పథమే లక్ష్యంగా, పేర్నాటి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా, లెక్కలేనన్ని వేలాది సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న, పేర్నాటి సేవా గుణాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి జగన్, వైసీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పేర్నాటిని ప్రకటించారని, పేర్నాటిని గెలిపిస్తే, సామాజిక సేవాగుణాన్ని సన్మానించినట్లేనని, వైసిపి చీరాల నియోజకవర్గఇంచార్జి కరణం.వెంకటేష్ బాబు అన్నారు.తూర్పురాయల సీమ,ప్రకాశం,నెల్లూరు,చిత్తూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీఅభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డికి, అమూల్యమైన మొద టి ప్రాధాన్యత ఓటు వేసి, గెలిపించాలని కోరుతూ, చీరాల పరిధిలోని పట్టభద్రులను అభ్యర్థిస్తూ, విస్తృతంగా పర్యటించి, ఇంటింటికి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వైసిపి ఇంచార్జి కరణం.వెంకటేష్ మాట్లాడుతూ, వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి సామాజిక సేవా తత్పరుడ ని, చాలా సంవత్సరాల నుండి "పేర్నాటి చారిటబుల్ ట్రస్ట్" ద్వారా సామాజిక సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నారని, నిరుపేదలకు విద్య, వైద్యం అందించడంతోపాటు, సామాజిక బాధ్యతగా, మొక్కలు నాటే కార్యక్రమం, ప్రకృతి వైపరీత్యాలు సంభ వించినప్పుడు, రాష్ట్రంతో సంబంధంలేకుండా,విపత్తులు సంభవించిన ప్రాంతాలకు వెళ్లి, సేవా కార్యక్రమాలు నిర్వహించిన, మంచిమనసు ఉన్న మానవతావాది పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి అని తెలియజేశారు.కార్యక్రమంలో వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం.వెంకటేష్ బాబుతో పాటు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్ కుమార్, చీమకుర్తి బాలకృష్ణ, మేఘనా మెడికల్స్ యాజమాన్య ప్రతినిధి హేమంత్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### భూమిని సారవంతం చేస్తే అధిక పంట దిగుబడి: వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, మార్చి 07, ప్రజాపాలన : భూమిని సారవంతం చేస్తే, అధిక పంట దిగుబడి వచ్చే అవకాశం ఉందని, వ్యవసాయ సలహా మం డలి చైర్మన్ కావూరి రమణారెడ్డి స్పష్టం చేశారు.చీరాల మండలం, తోట వారి పాలెం పంచా యితీలో, భూమిని సారవంతం చేయుటకు, 30 రకాల చిరు పప్పు ధాన్యాలు (ఒక ఎకరాకు 12 కేజీల) విత్తనాలవినియోగం పై జరిగిన అవగాహనా కార్యక్రమంలో, ముఖ్యఅతిథిగా చైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, విత్తనాలను కొంత పైరు పెరిగిన తర్వాత, సాగు భూమిలో కలియ దున్నుట ద్వారా, భూమి సారవంతం అవుతుందని, ఈ పద్ధతి ద్వారా ఎరువుల వాడకం తగ్గి, పంట దిగుబడి పెరుగుతుందన్నారు. రైతులకు అధిక లాభాలు వస్తాయని, రైతులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విత్తనాలు నాటే విధానాన్ని, అధిక పంట దిగుబడి పొందే మార్గాలను వివరించి, అవగాహన కల్పించారు. తర్వాత ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఏ.ఓ సుమతి, ప్రకృతి వ్యవసాయ ఎల్.ఐ.శ్రీనివాస రెడ్డి, ఐ.సి.ఆర్.పి.లు కవిత, శిరీష, పద్మజ, స్వరూ ప, రైతులు పాల్గొన్నారు.

### వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి బాట వేసినట్లే: వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు



చీరాల, మార్చి 07, ప్రజాపాలన : వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపిస్తే, రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసినట్లేనని, వైసీపీ చీరాల నియో జకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు స్పష్టం చేశారు. పట్ట భద్రుల, ఉ పాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా, చీరాలలోని శ్రీ మేధావి జూనియర్ కాలేజ్ అధ్యాపకులను కలిసి ఉమ్మడి ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు పట్టభద్రుల వైఎస్సార్ సిపి అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, అలాగే ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లకి, మొదట ప్రాధాన్యత ఓటు వేసి, అత్యంత మెజారిటీతో గెలిపిం చాలని కోరారు. 13వ తేదిన జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో, వైసిపి అభ్యర్థులైన శ్యాం ప్రసాద్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి లను గెలిపించాలని కోరుతూ, ఓటు వేసే విధానాన్ని సవివరంగా తెలియజేస్తూ, విస్తృత ప్రచారం నిర్వహించా రు. వైసిపి ఇన్చార్జి కరణం వెంకటేష్ తో పాటు, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,మున్సిపల్ కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్, చీమకుర్తి బాలకృష్ణ, కాలేజీ యాజమాన్య ప్రతినిధులు యం.వి. దుర్గా కుమార్, ప్రిన్సిపాల్ సత్యన్నారాయణ, అవినాష్, అహ్మద్ తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ బ్రాండ్ అంబాసిడర్ సీఎం జగన్

### గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ విజయోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కి బ్రాండ్ అంబాసిడర్ అని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్ల సమ్మిట్ ద్వారా రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. కండ్రికలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. జీఐఎస్ 2023 సదస్సును విజయవంతంగా నిర్వహించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యావత్ దేశం దృష్టిని మరోసారి ఆకర్షించిందని ఈ సందర్భంగా మల్లాది విష్ణు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఛరిష్మాతోనే దిగ్గజ కంపెనీలు ప్రత్యేకంగా విశాఖ సమ్మిట్ కు హాజరయ్యాయని, భారీ పెట్టుబడులు వచ్చాయని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, యువతకు ఉపాధి కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా సాగిన సమ్మిట్ విజయవంతం కావడం సంతోషదాయకమన్నారు. ఈ సదస్సుకు దేశ, విదేశాల నుంచి పెద్దఎత్తున స్పందన లభించిందని ప్రభుత్వం మీద, సీఎం జగన్ నాయకత్వం మీద పారిశ్రామిక వేత్తలు పూర్తి విశ్వాసాన్ని చూపించారన్నారు. కేవలం రెండు రోజుల్లోనే ఏకంగా రూ.13,41,734 కోట్లకుపైగా పెట్టుబడులకు 378 ఒప్పందాలు కుదుర్చుకోవడం పారిశ్రామిక వర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకాన్ని రుజువు చేసిందన్నారు. వీటి ద్వారా రానున్న రోజుల్లో 6.09 లక్షల మంది యువతకి ఉపాధి అవకాశాలు లభించనుండటం సంతోషదాయకమన్నారు. అలాగే ఒప్పందాలు కుదుర్చుకొని వదిలేయకుండా వాటిని తక్షణం అమల్లోకి తీసుకువచ్చేలా సీఎస్ అధ్యక్షతన ఒప్పందాల పర్యవేక్షణ కమిటీని వేయడం హర్షణీయమన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లు యరగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు, అలంపూరు విజయలక్ష్మి, ఎండి షాహినా సుల్తానా హాఫీజుల్లా, ఇసరపు దేవి రాజా రమేష్, కుక్కల అనిత రమేష్, ఉద్దంటి సునీత, కొంగితల లక్ష్మీపతి, కోఆప్షన్ సభ్యులు నందెపు జగదీష్, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల ఆశలను నిజం చేస్తున్నాం: ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో సొంత ఇళ్లు లేనివారు ఎవరూ ఉండకూడదన్నదే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆకాంక్ష అని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. వాంబే కాలనీ హెచ్ బ్లాక్ సచివాలయం నందు మంగళవారం 36 మంది ఓటీఎస్ లబ్ధిదారులకు మూడో విడత హక్కుతో కూడిన ఇళ్ల దస్తావేజుల పత్రాల పంపిణీ ఎమ్మెల్యే చేతులమీదుగా జరిగింది. దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చెప్పిన ఒక్క మాటతో ఆనాడు వాంబే కాలనీలో 1,056 మంది పేదలు గృహ యజమానులుగా మారారని ఈ సందర్భంగా మల్లాది విష్ణు గుర్తుచేశారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం 105 మంది పేదల నుంచి రూ. 60 వేలు చెల్లించుకుని పట్టాలను పంపిణీ చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. నాలుగు సార్లు ఫైల్ పంపించినా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పక్కన పడేశారన్నారు. కానీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏళ్ల తరబడి పరిష్కారంకాని హెచ్ బ్లాక్ కాలనీవాసుల సమస్యకు పరిష్కారం లభించిందని మల్లాది విష్ణు తెలిపారు. అలాగే చేతులు మారిన ఇళ్లకు సైతం హక్కుతో కూడిన ఇళ్లపత్రాలు అందజేయడం జరిగిందన్నారు. మొత్తం 529 పట్టాలలో గతంలో 489 పంపిణీ చేయగా మిగిలిన 36 మందికి నేడు దస్తావేజులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఓటీఎస్ విధానంలో డాక్యుమెంట్ కి సొంత ఆస్తి విలువ ఉంటుందని మల్లాది విష్ణు పేర్కొన్నారు. ఆస్తికి అసెస్మెంట్ నెంబర్ వస్తుందని దానితో అన్ని హక్కులు వర్తిస్తాయని చెప్పారు. నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమతమని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేశారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, నార్త్ తహసీల్దార్ దుర్గాప్రసాద్, హౌసింగ్ డీఈ రవికాంత్, స్థానిక కార్పొరేటర్ ఉమ్మడి రమాదేవి వెంకట్రావు, 18వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ వెంకట సత్యనారాయణ, నాయకులు నాళం బాబు, ఆర్.ఎస్.నాయుడు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కె.జె.ఆర్ ఫార్మసీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు ను పురస్కరించుకుని మార్చి 4 నిర్వహించబడుచున్న అవగాహన 11 వరకు భాగంగా కార్యక్రమాలలో తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం, బూరుగుపూడి గ్రామంలోని కె.జి.ఆర్ ఫార్మసీ కళాశాల నందు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించినారు. మహిళలు మనోధైర్యాన్ని కలిగి ఉండటం అత్యంత అవసరమని న్యాయమూర్తి ప్రత్యూష కుమారి అన్నారు. మహిళల హక్కుల గురించి తెలియజేస్తూ ఆంధ్రప్రదేశ్ ర్యాగింగ్ నిషేధ చట్టం, 1997, గృహహింస నుండి మహిళల రక్షణా చట్టం, 2005, బాల్య వివాహాల నిషేధ చట్టం, 2006 మరియు ఇతర చట్టాల గురించి విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురైనా ఆత్మహత్యకు పాల్పడడం ఏ సమస్యకి పరిష్కారం కాదని, ధైర్యంగా పోరాడాలని తెలిపారు. న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ మహిళలకు అండగా ఉంటుందని, న్యాయ సేవాధికార సంస్థల చట్టం, 1987 ప్రకారం మహిళలు ఉచిత న్యాయ సేవలు పొందేందుకు అర్హులని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.జె.ఆర్. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. చందన్ కుమార్ బ్రహ్మ, వైస్-ప్రిన్సిపాల్ ఎం. భానుసుధా, హెచ్.వో.డి. డా. మహమ్మద్ అబ్దుల్ సత్తార్, కళాశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా.. శ్రీ మేధావి జూనియర్ కాలేజీ వార్షికోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి ఇన్చార్జి వెంకటేష్, అతిథులుగా హాజరైన ఆయా రంగాల ప్రముఖులు**



చీరాల, మార్చి 07, ప్రజాపాలన : ప్రతి ఏడాది జిల్లాస్థాయి లోనే కాకుండా, రాష్ట్రస్థాయి ర్యాంకులు, మెరుగైన ఉత్తమఫలితాలు సాధిస్తూ, క్రమశిక్షణకు మరో పేరుగా, శ్రీ మేధావి జూనియర్ కాలేజ్ నిర్వహణ తీరు బాగుందంటూ, కళాశాల యాజమాన్య ప్రతినిధులను, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గఇన్చార్జ్ కరణం వెంకటేష్‌బాబు అభినందించారు. పేరాల శ్రీ పద్మశాలీయబహుత్తమ కళ్యాణమండపంలో, ఉల్లాసంగా ,ఉత్సాహంగా, అత్యంత ఘనంగా జరిగిన శ్రీ మేధావి జూనియర్ కాలేజ్ వార్షికోత్సవ వేడుకలకు, వైసిపి చీరాల ఇంచార్జ్ కరణం వెంకటేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ యం.వి.దుర్గా కుమార్ పర్యవేక్షణలో, ప్రిన్సిపాల్ సత్యనారాయణ అధ్యక్షతన, జరిగిన సభలో వైసిపి ఇన్చార్జి వెంకటేష్ మాట్లాడుతూ, సాధించాలనే తపన, కృషి, పట్టుదల, క్రమశిక్షణలతో విద్యను అభ్యసిస్తే, జీవితంలో ఉన్నత స్థాయి హోదాకి వెళ్ళటం, గ్యారెంటీ అని స్పష్టం చేశారు. అవకాశం ఉన్నప్పుడు అల్లరి చేయటం ఆనందంగానే ఉన్నా, ఫైనల్ ఎగ్జామ్స్ దగ్గర పడుతున్నందున, చదువుపై దృష్టి పెట్టాలన్నారు. ఎంత అత్యధికంగా మార్కులు సాధిస్తే, అంత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులతో కొంత సేపు సరదాగా మాట్లాడి, పలు సూచనలు చేశారు. తొలుత ముఖ్య అతిథిగా హాజరైన వైసిపి ఇన్చార్జి వెంకటేష్ బాబును, కళాశాల యాజమాన్య ప్రతినిధులు మర్యాదపూర్వకంగా సన్మానించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం.శ్రీనివాసరావు,మున్సిపల్‌కౌన్సిలర్లు కీర్తి వెంకట్రావు, బత్తుల అనిల్‌కుమార్, చీమకుర్తి బాలకృష్ణ, మేఘనా మెడికల్స్ యాజమా న్య ప్రతినిధి హేమంత్, శ్రీ మేధావి జూనియర్ కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ యం.వి.దుర్గాకుమార్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, శివ ప్రసాద్, అవినాష్, అహ్మద్ తదితర కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి దివ్యాంగుడికి ట్రై సైకిల్ వితరణ

రేణిగుంట మండలం ప్రజా పాలన ప్రతినిధి: శ్రీకాళహస్తి మల్లెమడుగు గ్రామానికి చెందిన పులిగోటి గణేష్ అనే దీవ్యాంగునికి ట్రై సైకిల్ వితరణ చేశారు. దివ్యాంగుడు గణేష్ ఎమ్మెల్యేకు నాకు ప్రయాణం చాలా కష్టంగా ఉందని ఏదైనా సైకిలు ఇస్తే నేను నా కార్యక్రమాలను చేసుకుంటానని తెలియజేయగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి గణేష్ కు ట్రై సైకిల్ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా శ్రీకాళహస్తి వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శివనాథపాలెం గ్రామానికి చెందిన బాలకృష్ణ (మేస్త్రి )కు ఇటీవల కాలంలో మోకాళ్ళ చికిత్స జరగడంతో నెలవారి మందులు ఖర్చులు గాను ఆర్థిక స్తోమత సరిపోలేదని చెప్పగానే ఎమ్మెల్యే వెంటనే అతనకు 5000 రూపాయలు మందులకు గాను ఆర్థిక సహాయం చేశారు ఎమ్మెల్యే కుమార్తె పవిత్ర రెడ్డి చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మధుసూదన్ రెడ్డి గారికి అతని కుమార్తె పవిత్ర రెడ్డి గారికి గణేష్ మరియు బాలకృష్ణ అనే వ్యక్తులు అభినందనలు తెలియజేశారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju, Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 08, మార్చి 2023

## ఎన్నికలకు కొత్త రాజ్యాంగ బాట

ఇప్పుడున్న న్యాయవ్యవస్థను రక్షించుకోవడం మాత్రమే కాదు, దాంతో పాటు ఎన్నికల వ్యవస్థనూ కాపాడుకోవడానికి, నియంతృత్వాన్ని వ్యతిరేకించడానికి కూడా పోరాడవలసి ఉన్నది అన్న వాస్తవాన్ని సుప్రీంకోర్టు సరైన సమయంలో గుర్తించింది. తద్వారా తన కర్తవ్యాన్ని తాను గుర్తుచేసుకోవడమే కాదు, దేశ ప్రజలనూ జాగృతపరిచింది. చాలా సంతోషం. ప్రధానమంత్రి, లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా నిలిచిన పార్టీ నేత, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీ సిఫారసుల మేరకు భారత ఎన్నికల ప్రధానాధికారి (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ)ల నియామకాన్ని రాష్ట్రపతి చేపట్టాలని దేశ సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా శాసించింది. కేంద్ర ఎన్నికల సంఘమే కాదు, ఈడీ (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) డైరెక్టర్, కేంద్ర సమాచార కమిషనర్‌ల నియామక నిబంధనలను కూడా ఆ విధంగా సవరించాల్సిన అవసరం చాలా ఉంది.ప్రశస్తమైన తీర్పు, సందేహం లేదు. అయితే దీన్ని అమలుపరిచేదెవరు? న్యాయమూర్తుల నియామక వ్యవస్థ కొలీజియంను బలహీనపరచేందుకు ప్రభుత్వ పరంగానే ప్రయత్నాలు జరుగుతున్న ఈ రోజుల్లో ఎన్నికల సంఘం అధికారాలను మరింత బలోపేతం చేసే కొత్త చట్టాన్ని తెస్తారా? తీసుకురాకపోతే ప్రజలు, ప్రతిపక్షం, మీడియా ఏం చేయాలి?రాజ్యాంగంలోని 324(2) అధికరణకు విరుద్ధంగా ఎన్నికల కమిషనర్లను నియమిస్తున్నారని, వారి నియామకానికి కొలీజియం రీతిలో వ్యవస్థను ఏర్పాటుచేయాలని విన్నవిస్తూ దాఖలైన పలు పిటిషన్లపై విచారణ జరిపిన జస్టిస్ కేఎం జోసెఫ్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల (జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ అనిరుధ్ బోస్, జస్టిస్ హృషీకేశ్ రాయ్, జస్టిస్ సీటీ రవికుమార్) రాజ్యాంగ ధర్మాసనం ఆ తీర్పు వెలువరించింది. ఆ తీర్పు ద్వారా సుప్రీంకోర్టు కేవలం సలహా మాత్రమే ఇవ్వలేదు. 'పార్లమెంటు చేసే చట్టాలకు లోబడి ప్రధాన ఎన్నికల అధికారి, ఎన్నికల కమిషనర్లను రాష్ట్రపతి నియమిస్తారు' అన్న రాజ్యాంగ అధికరణ 324(2) ప్రకారం కాకుండా ఈసీలు, సీఈసీ నియామక అధికారాలను కార్యనిర్వాహక వర్గం అంటే ప్రభుత్వానికి ఇవ్వకూడదని సుప్రీంకోర్టు ఖరాఖండీగా చెప్పేసింది. ఆ రాజ్యాంగ అధికారుల నియామకాలకు సంబంధించి పార్లమెంటు ఒక చట్టం చేసే దాకా తమ ఆదేశాలు అమల్లో ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.తమను నియమించిన పాలకుల ఎదుట ధైర్యంగా నిలబడలేని బలహీనులను ఎన్నికల కమిషనర్‌గా నియమించకూడదని సుప్రీంకోర్టు చెప్పడం ఒక చరిత్రాత్మక నిర్ణయం. ఇది, తనను నియమించిన వారికి రుణపడి ఉండాలని భావించే వ్యక్తులకు ఎన్నికల ప్రక్రియలో చోటివ్వకూడదని నిర్ణయించడమే. అధికారంలో ఉన్నవారికి దాస్యం చేయకుండా, బలహీనులను కాపాడుకోవడానికి ముందుకు రాగల ఎన్నికల కమిషనర్‌లు ఉండాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పడం నిజంగా చాలా గొప్ప విషయం. బలమైన ప్రభుత్వాన్ని, ఇతర అధికారిక వ్యవస్థల నుంచి వచ్చే ఒత్తిళ్లను ఎదుర్కొంటూ ఎన్నికల ప్రక్రియ అనే బృహత్తర కార్యాన్ని సమర్థంగా నిర్వర్తించే ఎన్నికల సంఘం చేతుల్లోనే ప్రజాస్వామ్యం భవిష్యత్తు ఉందని సుప్రీంకోర్టు ఉద్ఘాటించింది.సీఈసీ, ఈసీల నియామకానికి ప్రధాని, సీజేఐ, లోక్‌సభలో విపక్ష నేతతో త్రిసభ్య కమిటీ ఉండాలని సుప్రీంకోర్టు ప్రకటించడం నిస్సందేహంగా ఒక గొప్ప తీర్పు. నిజానికి పార్లమెంట్ చట్టం రూపొందించవలసిన దశలో సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేయడం మరీ ఆశ్చర్యం. సుప్రీంకోర్టు నిర్దేశించిన విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకువస్తుందా? తీసుకురాకపోతే ఏం జరుగుతుంది? ఈ ప్రశ్నలకు సమాధానాలు భవిష్యత్ మాత్రమే ఇవ్వగలదు.నిజానికి పార్లమెంటు చేసే పనిని సుప్రీంకోర్టు చేస్తున్నది. కేంద్రంలోని పాలకులు ఈ పరిణామాన్ని సహజంగానే హర్షించరు. సాధ్యమైనంతగా ప్రతిబంధకాలు సృష్టిస్తారు కూడా. రాష్ట్రపతి, పార్లమెంటు చెప్పినట్టు కేంద్ర ప్రభుత్వం చేస్తుందా? ఇదివరకే ఉన్న చట్టాలను మార్చాలంటే కొత్త చట్టాలు తేవడానికి శాసన వ్యవస్థ (పార్లమెంటు), కార్య నిర్వాహక వర్గం (ప్రభుత్వం) ఆ విధంగా పనిచేస్తాయా? ఇదొక పెద్ద పరీక్ష. కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ ధోరణులను నిరోధించేందుకే అధికారాల విభజన అమల్లో ఉంది. న్యాయవ్యవస్థ ఇంకా బలంగానే ఉందని చెప్పడానికే సుప్రీంకోర్టు ధర్మాసనం ఆ తీర్పు వెలువరించింది.ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉండాలంటే ఎన్నికల కమిషన్ తన విధులను స్వేచ్ఛగా నిర్వర్తించాలిబీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి. ఈ రెండు అంశాలే ప్రజాస్వామ్యానికి పునాదులు. రూల్ ఆఫ్ లా (చట్టబద్ధమైన పాలన) ఉండాలంటున్నాం. లేకపోతే ప్రజాస్వామ్యం దెబ్బతింటుంది. తన అడుగులకు మడుగులు ఒత్తే కమిషన్ ద్వారా సుదీర్ఘకాలం అధికారంలో ఉండాలని పాలక పార్టీ ఆశిస్తోంది. ఇది ఎవరో అన్న మాట కాదు, ఈ కేసును విచారించిన ఐదుగురు సభ్యుల ధర్మాసనమే అలా వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు పెద్దలు కచ్చితంగా ఏకగ్రీవంగా ఇచ్చిన తీర్పు ఇది.పాలకుల విపరీత పోకడలను ఎదుర్కొని నిలబడే ధైర్యం లేని బలహీన ఎన్నికల కమిషనర్లు దేశ శ్రేయస్సునకు దోహదం చేయలేరు. తమను నియమించినవారి పట్ల విధేయులుగా ఉండేవారికీ ఎన్నికల ప్రక్రియలో ససేమిరా చోటివ్వకూడదు. రాజకీయాల్లో డబ్బు, అధికారం ప్రమేయం విపరీతంగా ఉంటుంది. పైగా రాజకీయాలు నేరమయం అవుతున్నాయి. మెజారిటీ మీడియాసైతం తన విధ్యుక్త ధర్మాన్ని విస్మరిస్తోంది. పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నది. సీఈసీ తొలగింపునకు సంబంధించి ఉన్న రక్షణలే ఎన్నికల కమిషనర్ల తొలగింపునకూ ఉండాలని జస్టిస్ రస్తోగీ వ్యాఖ్యానించడం గమనార్హం.కోర్టులు చట్టాలను చేయకూడదు. నిజమే. అయితే న్యాయస్థానాలు చట్టాలు చేయలేవన్న అపోహ చాలాకాలం క్రితమే తొలగిపోయింది. ఇది కీలకమైన మాట. ఏదైనా ఒక అంశంపై నిర్దిష్ట శాసనం ఏదీ లేనప్పుడు, ఆ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చే ఆదేశాలకు శాసనాధికార లక్షణం ఉంటుందని జస్టిస్ జోసెఫ్ చేసిన వ్యాఖ్య చాలా అర్థవంతమైనది. కోర్టులు ఏదైనా చట్టాన్ని లేదా సవరణను రాజ్యాంగ విరుద్ధం అని ప్రకటిస్తే తప్పు కాదు. రాజ్యాంగంలోని 123వ అధికరణం ప్రకారం కార్యనిర్వాహక వ్యవస్థ ఏదైనా ఆర్డినెన్స్‌ను రూపొందిస్తే, కార్యనిర్వాహక వ్యవస్థ ఆ సందర్భంలో శాసనాధికారాన్ని ఉపయోగించుకున్నట్టే అని జస్టిస్ జోసెఫ్ వివరించారు. అదేవిధంగా ఒక వ్యక్తి సభాహక్కులను ఉల్లంఘించినట్టు పార్లమెంటు భావించినప్పుడు, ఆ వ్యక్తిని పిలిపించి, దోషిగా నిర్ధారించి, శిక్షిస్తే ఆ సమయంలో శాసనవ్యవస్థ న్యాయాధికారాన్ని పార్లమెంటు ఉపయోగించుకున్నట్టుగా అర్థం చేసుకోవాలి. భారతదేశంలో అధికారాల విభజనకు సంబంధించి స్పష్టమైన పరిమితులు లేవు. అయితే కోర్టులు ప్రభుత్వాన్ని నడపడానికి ఎప్పుడూ ప్రయత్నించకూడదు. పాలకులు అపరిమిత అధికారాలను చెలాయించకుండా ఉంటారా? శాసన, న్యాయ, కార్యనిర్వాహక వ్యవస్థల్లో ఏ ఒక్క వ్యవస్థకూ ఎక్కువ అధికారాలు ఉన్నాయన్నది సమస్య కదా. నియంతృత్వ పరిస్థితులు ఏర్పడకుండా నిరోధించడానికే ఈ రాజ్యాంగ అధికారాల విభజన ఉద్దేశమని జస్టిస్ జోసెఫ్ వివరించారు. ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలీ నియోజకవర్గంలో ఇందిరాగాంధీపై రాజ్‌నారాయణ్ పోటీచేసి ఓడిపోయాడు.

# మహిళల స్వేచ్ఛ సంకెళ్లు వీడేనా..?

**ఆర్థిక సాంస్కృతిక రంగాలలో వాళ్ళూ**

**అసమానతలోంచి, వివక్షతలోంచి ఇంకా రాలేక పోతున్నారు**

**అర్ధరాత్రి కాదు కదా పట్ట పగలు కూడా వంటరిగా తిరలేని దుస్థితి**

**ఎన్ని భరోసా కేంద్రాలొచ్చినా మహిళల భద్రత కరువై పోతూనే వుంది**

**...అసమానతలు పోవాలంటే పురుషుల ఆలోచనలు మారాలి**

మంచిర్యాల టౌన్, మార్చి 07, ప్రజాపాలన : ఆడవాళ్ళను సరుకుగా ఏ మార్చి వేస్తున్నా ఆధునిక వ్యవస్థ వారి అస్తిత్వానే ప్రశ్నార్థకం చేస్తున్నది. సమాజంలో సగ భాగంగా వున్న మహిళలు స్వేచ్ఛను, సమానతను పొందకుండా సమాజం ముందుకు పోలేదు. రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో వాళ్ళూ సమానంగా వచ్చిన నాడే సామాజిక ప్రగతి సాధ్యం. అందుకు సంఘటిత పోరాటమే మార్గం. " ఆమె నిర్మిస్తూనే ఉంది... దశాబ్దాలుగాదక్కని తన అస్తిత్వానికై ఓ స్థూపాన్ని నిలబెట్టాలని నిరంతర శ్రామికై, అలుపెరుగని చెమట నీటితో, ఆత్మ విశ్వాసపు ఇటుకలను తడుపుతూనే ఉంది. అగ్గి పుల్లగా మారి, ఆత్మార్పణ చేసిన ప్రతిసారీ, వేవేల నిప్పు కణికల్ని రాజేసి ఆరని జ్యోతియై వెలుగుతూనే ఉంది. మూల్యమాశించని శాశ్వత కార్మికై, తరతరాల మానవ మనుగడకు, అవిశ్రాంత యోధురాలవుతూనే ఉంది....!" అంటూ పెనుగొండ సరసిజ శాశ్విత కార్మికురాలైన స్త్రీ చిత్రాన్ని ఆవిష్కరించారు.

**మహిళల పై వివక్షత**

ఎంత ఆవేదనను, గుండెల్లో దాచుకున్న బాధలను స్త్రీలు యోధులుగా ఎలా ఎదుర్కొంటున్నదీ అక్షరీకరించారు. నిజమే కదా! దశాబ్దాలుగా మహిళా దినోత్సవాలు నిర్వహిసస్తూ, స్త్రీల అసమానతలు, వివక్షలతు వారిపై జరిగే హింసల గురించి చర్చిస్తున్న అడుగులు ముందుకు పడటం లేవు. సామాజిక కార్యక్రమాలలోకి, ఉత్పత్తి రంగంలోకి, రాజకీయాలలోకి మహిళలు వస్తూనే వున్నారు. చదువులు, ఉద్యోగాల్లోకి వచ్చారు. అభివృద్ధి క్రమంలోకి వచ్చారు. కానీ అసమానతలోంచి, వివక్షతలోంచి ఇంకా రాలేక పోతున్నారు. ఆడవాళ్ళను సరుకుగా ఏమార్చి వేస్తున్నా ఆధునిక వ్యవస్థ నారి అస్తిత్వానే ప్రశ్నార్థకం చేస్తున్నది.

**మహిళల సమానత్వం**

ఆకాశంలో సగం... అవనిలో సగం వున్న మహిళలు సంఘటితం ఎందుకు కావటం లేదు. అడుగడుగునా అడ్డంకులే... అవరోదాలే... అవమానాలే... అవహేళనలే కొద్దిగా పైకి ఎదుగుతున్న మహిళ మీద నిరాధార ఆరోపణలు అసత్య ప్రచారాలు శల్య పరీక్షలు శీల నిరూపణలు..సమాజంలో సగ భాగంగా వున్న మహిళలు స్వేచ్ఛను,హొసమానతను పొందకుండా సమాజం ముందుకు పోలేదు. రాజకీయ, ఆర్థిక సాంస్కృతిక రంగాలలో వాళ్ళూ సమానంగా వచ్చిన నాడే సామాజిక ప్రగతి సాధ్యం. అందుకు సంఘటిత పోరాటమే మార్గం.

**ఆత్మ గౌరవంతో ప్రతి మహిళా నిలబడాలి**

మానవాళి పురోగతిని వెక్కిరిస్తూనే ఎంత అనాగరిక వ్యవస్థలో మనం బ్రతుకుతున్నామో తెలియజేస్తూనే వున్నాయి. నిజానికి అత్యాచారాల కానీ భారతావని కోసం ప్రతి మహిళా కలలు కంటూనే ఉంది. శరీరం మీద జరిగే లైంగిక దాడుల కన్నా మనసుల మీద జరిగే లైంగిక దాడిని ప్రతి మహిళా రోజూ అనుభవిస్తూనే వుంది. మౌలిక సదుపాయాలు లేని పని ప్రదేశాలను ఎన్నో మహిళ ఆత్మ గౌరవ భంగం చేస్తూనే ఉన్నాయి.ఈ తరం జాగ్రత్త పడితే చాలా ఆత్మ గౌరవంతో, ప్రశాంత జీవనంతో మహిళ బతికే సమాజం ఏర్పడుతుంది.

**మహిళ ఆర్థిక స్వేచ్ఛ ఏది..?**

ఎంత సంపాదించినా చేతుల్లో ఏటీఎం కార్డులున్నా పిన్ నంబర్లు మాత్రం మగవాడి దగ్గరే వుంచుకుంటున్నారు. ఎనీ టైం మనీ యంత్రాలుగానే ఉద్యోగిని



పరిగణిస్తున్న కుంటుంబాలు ఎన్నో ఉన్నాయి. ఆర్థిక స్వేచ్ఛ లేకపోవటం– అర్థరాత్రి కాదు కదా పట్ట పగలు కూడా వంటరిగా తిరలేని దుస్థితిలో మహిళ వుండటం... అర్నేళ్ళ పిల్ల నుంచి 90 ఏండ్ల ముసలి వరకు అత్యాచారాల్ని రోజూ పేపర్లలో చూస్తుండటం ఎంత అవమానకరం. నిర్భయ నుంచి దిశ వరకు అంటూ లెక్కిస్తే వేల మంది మహిళలు అశువులు బాశారు. ఎన్ని భరోసా కేంద్రాలొచ్చినా మహిళలకు భద్రత కరువై పోతూనే వుంది. ఇంకా పరువు హత్యలు జరుగుతూనే వున్నాయి. మానవాళి పురోగతిని వెక్కిరిస్తూనే ఎంత అనాగరిక వ్యవస్థలో మనం బ్రతుకుతున్నామో తెలియజేస్తూనే వున్నాయి. కరోనా కాలంలో మానవాళిని బ్రతికించింది ప్రతి ఇంటకి డాక్టర్లయై కాపాడింది. అన్నం పెట్టి కుటుంబాల్ని బ్రతికించుకుంది. ధైర్యం నూరిపోసి పరిస్థితుల్ని తట్టుకుని నిలబడింది. నిజానికి స్త్రీలే ఒకే జన్మలో రెండు జీవితాల్ని (పురుడు మరో జన్మంటారు) ధైర్యంగా ఎదుర్కోనే జాతి మహిళకే ఆర్థిక స్వేచ్ఛ లేక పోవటం మహిళలకు అడ్డంకులు... పాలనలో సమభాగస్వామ్యం పంచుకుంటేనే మహిళల సమస్యలకు చట్ట బద్ధత వస్తుంది.

**మహిళలలో మార్పు అనివార్యం ప్రపంచం మారుతోంది**

నేటి మహిళలు ఇటు ఆర్థికవాదంతోనూ, అటు సాంప్రదాయ భారంతోనూ కొట్టుమిట్టాడుతున్నారు. ఆదర్శవంతమైన మహిళ లను చిత్రీకరించిన సమాజం, వారిని త్యాగనిరతులుగా, స్వలాభాపేక్ష లేని వ్యక్తులుగా చూపి సంతోషపడింది కాని దానికి మూల్యం ఆడవారు మాత్రమే చెల్లించవలసి వస్తోంది. తల్లి, కూతురు, కోడలి, అత్తగారి పాత్రలను పోషిస్తూ, ఈ ఆదర్శమూర్తుల కిరిటపు భారాన్ని మోస్తూ, తమ అస్తిత్వాన్ని నిలబెట్టుకోవడానికి మహిళలు చేసే ప్రయాణమేమి చిన్నది కాదు. ప్రపంచం మారుతోంది. సంస్కరణల సంఖ్య పెరుగుతోంది. అలానే ఆడవారి పట్ల హింస రూపాంతరం చెందుతోంది కాని తగ్గడం లేదు. ఉద్యోగావకాశాలు, పిల్లల పెంపకంలో ఇది స్పష్టమవుతూనే ఉంది. ఇక ఆర్థిక, మేధోపరమైన, లైంగిక వ్యవహారాల్లో ఎదురయ్యే చిన్న చూపు, మోసం, అవమానం ఇంకా సిగ్గుపడే స్థాయిలోనే ఉన్నాయి. కాని ఈ ఒత్తిడులకు తలవంచకుండా ఆడవారు పట్టుదలగా పోరాడుతూనే ఉన్నారు. తమ జీవితంపై నియంత్రణ సాధించే ప్రయత్నాలు గత మూడు తరాలుగా సాగుతూనే ఉన్నాయి.అయితే నేటి ఆధునిక సమాజం, మహిళలను గురించి రెండు నాల్కలతో సంభాషిస్తుంది. పిల్లలు పెంచడంలో తల్లుల బాధ్యత ఎక్కువ అని వాదించే సమాజం, వారు ఉద్యోగానికి తిలోదకాలు ఇచ్చి ఇంటికి పరిమితమైతే, ఆర్థికంగా ఆధారపడి ఉన్నారని ఎద్దేవా చేస్తుంది. ఇటువంటి ద్వంద్వ వైఖరి ఉన్న సమాజంలో స్త్రీలు కూడా ద్వంద్వ (ఆంతరంగిక, బాహ్య) వ్యక్తిత్వాలతో ప్రవర్తించవలసిన అగత్యం ఏర్పడుతోంది.దీనికి విద్యావ్యవస్థలో మార్పులు రావాలి. అంతేగాక, చిన్నప్పటి నుండి తలిదండ్రుల మధ్య లింగ సమానత్వాన్ని గమనిస్తూ పెరిగిన పిల్లలు, సమాజంలో వేగవంతమైన మార్పును తీసుకురాగలరు. సహజత్వానికి, సమానతకు సరైన స్థానమిచ్చినప్పుడే లింగ వివక్ష, లింగపరమైన పాత్రల ఒత్తిడిని నిర్మూలించగలుగుతాం.

**మహిళ చట్టాలు ఎన్ని ఉన్న రక్షణ లేదు**

ప్రస్తుత మహిళల పరిస్థితి ఆధునిక మహిళ సాధికారత వైపు వెళుతున్నప్పటికీ స్త్రీలు వివక్షత, హింస ఎదుర్కొంటోనే వున్నారు. వారికి అందించే విద్య కూడా అరకొరగా ఉంది. గ్రామీణ బాలికలకు చదువు పూర్తిగా పొందలేకపోతున్నారు. అర్బన్ ఏరియాలో సెక్సువల్ హెరాష్‌మెంట్ పెరిగింది. ఉద్యోగ ప్రదేశాల్లోనూ ఇది ఉంది. సైబర్ క్రైమ్ విషయంలో మహిళలు ఎక్కువగా గురౌతున్నారు.

**మహిళల రిజర్వేషన్**

మహిళలకు 33శాతం రిజర్వేషన్ అన్నారు గాని ఏదీ జరగలేదు. రాజకీయాలు మహిళల్ని వారి పరిస్థితుల్ని ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు లేవు. ప్రయివేటులోనూ ఉద్యోగాలు లేవు.ఆర్థిక పరిస్థితుల ప్రభావం మహిళలపై తీవ్రంగా ఉన్నాయి. మహిళలల్లో మూఢ విశ్వాసాలు, ఎక్కువ వీరిని చైతన్య వంతం చేసే ప్రయత్నం ప్రభుత్వాలు చేయాలి.అసమానతలు పోవాలంటే పురుషుల ఆలోచనలు మారాలి.

**ప్రస్తుతం మహిళల పరిస్థితి ఎలా ఉంది?**

ప్రస్తుతం మహిళల పరిస్థితి అన్ని రంగాల్లో మెరుగ్గా ఉన్నా, మనం అనుకున్నంత ఆశాజనకంగా లేదనిపిస్తుంది. అందుకే వారికి అన్ని రంగాల్లో సముచితమైన స్థానాలను కల్పించి గౌరవిస్తేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. దానికోసం సరైన కార్యచరణకు ఉపక్రమించాలి.

**ఆధునిక కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సవాళ్లు**

నేటి ఆధునిక కాలంలో మహిళలు ఎదుర్కుంటున్న సవాళ్లు అనేకం వాటిని ఏకరువు పెట్టడం అసాధ్యం.మచ్చుకు కొన్ని నిరక్షరాస్యత. నిరుద్యోగం, గృహ హింస, ఆర్థిక స్వేచ్ఛ లేకపోవడం, సామాజిక వివక్షత, లింగ వివక్షత, వరకట్నం, సరైన ప్రోత్సాహం లేకపోవడం, మూఢనమ్మకాలు, మద్యపాన నిషేధం మొదలైనవి వారి అభివృద్ధికి ఆటంకాలు. నేటి రాజకీయ ఆర్థిక పరిస్థితులు, ఆలోచనలు ఛాందాసంగా మారిన సందర్భాన్ని ఎలా ఎదుర్కోవాలి?అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను జారవిడవకుండ అందిపుచ్చుకొని తమకున్న సృజనతో వాటిని వినియోగించుకుంటూ ముందుకెళ్ళాలి. ఎదురయ్యే సమస్య లన్నిటికి ధైర్యంగా ఎదురొడ్డి నిలవాలి.

**అసమానతలు అంతరించాలంటే ఏం చేయాలి?**

అసమానతలు మనకు మనవే సృష్టించుకున్నవే కాబట్టి మనం మనింటినుండే వాటిని సరి దిద్దుకొని అధిగమించాలి.ఆడమగ తేడాలేకుండా మన పిల్లలను పెంచి పెద్ద చేయాలి. మన తోటి మహిళలను తక్కువ చూపు చూడకుండ అన్ని విధాల వెన్ను తట్టి ప్రోత్సహించాలి.అందరికి అక్షరాస్యత నేర్పాలి.

**నేటి తరానికి సలహా**

ముఖ్యంగా నేటి తరం మహిళలు, ఆడపిల్లలు చదువులో ముందుకు రాణించాలి, వివిధ రంగాల్లో ప్రవేశించి మెళుకువలు తెల్సుకోవాలి,వరకట్నానికి దూరంగా ఉండాలి, అవినీతిని ప్రశ్నించాలి, అన్యాయాన్ని ధైర్యంగా ఎదుర్కోవాలి, స్వయం ఉపాధి సాధించాలి, నిరక్షరాస్యతను రూపు మాపి అందరికి ఆదర్శంగా ఉంటూ చెడుకు దూరంగా మంచికి దగ్గరవుతూ నలుగురి ముందు తలెత్తుకొని తిరిగేలా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలి

**ప్రస్తుత మహిళల పరిస్థితి ఎలా ఉంది?**

మహిళలందరూ ఒకటి కాదని బలంగా చెప్తూ ఉంటారు ఎప్పుడూ స్త్రీలందరినీ ఒకే గాటిన కట్టి అందరూ బాధితులే అనే స్టేట్‌మెంట్ చాలా ప్రమాదకరమైంది. ముఖ్యంగా దళిత బహుజన మైనారిటీ స్త్రీలకు వర్గం, కులం, మతం, ప్రాంతం స్త్రీల విషయంలో తక్కువ నష్టాన్నేను ఇవ్వలేదు. అందుకే మహిళల స్వేచ్ఛ, అభివృద్ధి, సాధికరత, గెలుపు, కష్ట నష్టాలు వారి కుల, మత వర్గ, ప్రాంత, పరిస్థితులపై ఆధారపడి ఉంటుందని నమ్ముతాను. దళిత క్రైస్తవ స్త్రీలు సామాజికంగా పడుతున్న వివక్ష. మహిళలు సాంస్కృతికంగా, సామాజికంగా ఎదుర్కొంటున్న వ్యతిరేకతలు, గృహ హింసను అనుభవిస్తున్న ఆర్థికంగా ఉన్నత స్థాయిలో ఉన్న స్త్రీల సమస్యలన్నీ ఒక్కటి కావు. ఇవన్నీ భిన్న అస్తిత్వాలకు భిన్న నేపథ్యాలకు సంబంధించినవి. వీటన్నిటినీ ఆయా దృష్టి కోణాల నుంచి చూడాల్సిన అవసరం ఉంది.

**మహిళల పై లైంగిక దాడులు అరికట్టాలి**

లైంగిక దాడుల్ను చూస్తే భారతదేశం స్త్రీలకు మహా ప్రమాదకరమైన దేశమని చెప్పుకుంటూ ఉంటారు. ఇక్కడ లైంగిక దాడి బాధితురాలికు న్యాయం దక్కడం, ప్రచారం దక్కడం చూస్తూనే ఉంటాం, మరో పక్క అత్యాచారం ఎవరికి జరిగినా ఒకటే అనే అబద్ధపు ఆలోచనను ప్రజలపై రుద్దడం కూడా చూస్తుంటాం. దళిత, మైనారిటీ మహిళలు లైంగిక దాడులకు, దోపిడీలకు, బెదిరింపులకు గురైనప్పుడు ఎంత మందికి కనీస న్యాయం, మర్యాదలు, దక్కుతున్నాయన్న ప్రశ్నలు మనలో మొదలవ్వనంత కాలం వాళ్ళ కన్నీళ్ళను పక్కకు నెట్టి వాళ్ళ శవాలు కాళ్ళకింద నలుగుతున్నాయని స్పృహ లేకుండా మహిలాభివృద్ధి అంటూ ఒక వర్గాన్ని అభినందిస్తూ వుంటాం. ఆర్థిక, రాజకీయ మార్పులు కేవలం ప్రజలతోనే వచ్చేది కాదు ముందు దళిత బహుజనులు, మైనారిటీలు ఏకం కావాలి. ఇక్కడున్న కుల, మత విద్వేషాలు, పితృస్వామ్యం, నశించి సమానత్వాన్ని జయించిన రోజు సగానికి పైన సమస్య తీరినట్టే.మహిళలు, ఆడపిల్లలు బాగా చదవాలి, రాయాలి. మాట్లాడాలి. ఉద్యోగాలు, కుటుంబాలు, ఆరోగ్యాలు, అధికారాలతో పాటు వారి అస్తిత్వాన్ని నిరంతరం బతికించుకోవాలి. వారిని వారు ముందు నమ్మాలి. గౌరవించుకోవాలి.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్ 7 ప్రజా పాలన ప్రతినిధి:పట్టణం లోని మండల పరిషత్ నిధులు రూ.12 లక్షలతో చేప ట్టిన జగనన్న కాలనీకి వెళ్లే గ్రావెల్ రోడ్డు నిర్మాణ పను లను శాసనసభ్యులు మొండితోక జగన్ మో హన్ రా వు మంగళవారం పరిశీలించారుఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి జగనన్న కాలనీలలో మౌలిక వసతుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నారని, కాల నీ లలో ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విద్యుత్తు, తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, అంతర్గత రోడ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి ఏ ర్పాటు పెట్టినట్లు తెలిపారు,జగనన్న కాలనీలలో ముందస్తుగా లబ్ధిదారులు మరియు ప్రజల రాకపో క లకు ఇబ్బంది లేకుండా గ్రావెల్ రోడ్లను ఏర్పాటు చే స్తున్నామని, కాలనీలలో నిర్మాణాలు మొత్తం పూర్త య్యాక సీసీ రోడ్లను కూడా ఏర్పాటు చేస్తామని తెలి పారు, అనంతరం కాలనీలో ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు గారు కొద్దిసేపు ముచ్చటించారుఈ కా ర్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్, ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు, వార్డు సభ్యులు, పలువురు అధికారు లు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో దిశ చేతన అవగాహన సదస్సు



కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం : ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు ఆదేశాల మేరకు మంగళవారం జగ్గంపేటలోని కాట్రావులపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్లో జగ్గంపేట ఎస్ఐ సిహెచ్. విద్యాసాగర్ ఆధ్వర్యంలో దిశ, చేతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై విద్యాసాగర్ మాట్లాడుతూ దిశ చేతన అవగాహన సదస్సుల ద్వారా బాలికలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.అమ్మాయిలు లైంగిక వేధింపులపై అప్రమత్తం గా ఉండాలన్నారు.అదేవిధంగా బాలికలపై లైంగిక వేధింపులకు గురి కాకుండా తల్లిదండ్రులు చూసుకోవాలన్నారు.చిన్న వయసులో పిల్లలకు బాల్య వివాహాలు చేయడం వలన భవిష్యత్ లో వచ్చే సమస్యలు, వారు తీసుకోవలసిన జాగ్రత్తలు, చట్టలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఫేస్బుక్, వాట్సప్ సోషల్ మీడియా ద్వారా అపరిచిత వ్యక్తులతో స్నేహం చేయడానికి దూరంగా ఉండాలన్నారు. ప్రేమా,పెళ్ళి పేరుతో మోసాలు వంటివి జరగకుండా ముందుగానే పిల్లలకు అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా దిశ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కాట్రావులపల్లి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగరాజు, మహిళా పోలీసులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సహస్ర చండీ యాగం,మహా కుంభాభిషేకంలో అందరూ పాల్గొనాలి: మేయర్ రాయన భాగ్యలక్ష్మి



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మార్చి 7 : విజయవాడలోని సి వి ఆర్ ఫ్లై ఓవర్ బ్రిడ్జికి పక్కనున్న శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలోని అమ్మవారిని దర్శించుకోవడం తనకెంతో అదృష్టంగా భావిస్తున్నానని విజయవాడ నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి అన్నారు.మంగళవారం ఉదయం శ్రీ దేవి కరుమారి అమ్మన్ శక్తి పీఠంలో అమ్మవారి సన్నిధిలో సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేక మహోత్సవ బ్రోచరుని ఆమె చేతులు మీదుగా లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మీడియా తో మాట్లాడుతూ అమ్మవారి దర్శనం తనకెంతో మానసిక ప్రశాంతత భావం కలిగిందన్నారు.అమ్మవారి శక్తి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు చేపట్టిన ఈ సహస్ర చండీ యాగం,మహా కుంభాభిషేకంలో భక్తులు యావన్మంది పాల్గొని జయప్రదం చెయ్యాలని మేయర్ పిలుపునిచ్చారు. తొలుత మేయర్ కి శక్తి పీఠం తరుపున సంప్రదాయం ప్రకారం సన్నాయి మేళాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. పట్టు వస్త్రాలు సమర్పించారు.తదుపరి మేయర్ బ్రోచరుని ఆవిష్కరించారు. అలాగే మేయర్ భాగ్యలక్ష్మి కి అమ్మవారి చిత్రపటం బహుకరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కరుమారి దాసు మాట్లాడుతూ ఏప్రిల్ 27 నుండి మే నెల 3 తేదీ వరకు జరిగే సహస్ర చండీ యాగ పూర్వక మహా కుంభాభిషేకం శ్రీ కంచికామకోటి పీఠాధీసులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి ఆధ్వర్యంలో విజయవాడలోని శ్రీ దుర్గమల్లేశ్వరస్వామి దేవస్థానం స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాదశర్మ వారిచే యాజ్ఞకములు నిర్వహించనున్నామని తెలిపారు. అలాగే చండీ యాగ ప్రాంగణంలో 70 అడుగులు ఎత్తులో మహా చండీ ప్రతిమను ప్రతిష్ఠ చేయనున్నామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జ్ఞానేష్,మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం ఎయిమ్స్ కళాశాల నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ముమ్మిడివరం మార్చి07 ప్రజాపాలన ప్రతినిధి:మహిళలు స్వతంత్రంగా ఆర్థిక పరిపుష్టి సాధిం చినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టరు హిమాన్షు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎయిమ్స్ కళాశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఘనంగా వేడుక లను నిర్వహిం చారు. ఈ సందర్భం గా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మూర్తులకు శుభాకాంక్షలు తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల పట్ల మన ఆలోచన ధోరణిలో మార్పు రావా ల్సిన అవసరం ఎంతైనా ఉందన్నా రు. సమాజ నిర్మాణంలో సగభాగ మైన స్త్రీ సమానత్వమే మన ప్రగతి కి మూలమని ఇదే నినాదంతో ఐక్యరాజ్య సమితి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను ఏటా నిర్వహి స్తోందన్నారు సమాజంలో మహి ళలు ఆత్మ గౌరవంతో, స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకోని నిరంతర జీవ నాధార అవకాశాలు తామే స్వయంగా నిర్మించుకోని ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నా రన్నారు . మానవ వనరుల సంపూ ర్ణ వినియోగంలో వీరి పాత్ర కూడా ఎంత ఉందని, ఏ రంగంలోనై నా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామే మీ తీసిపోమని చాటి చెబుతున్నారన్నారు. మహి ళలు ఇంటికే పరిమితం కాదంటూ పురుషులకు ధీటుగా విజయాలు సాధిస్తున్నారన్నారు. ప్రతి మగాడి విజయంలో స్త్రీ పాత్ర లేనిదే అతడికి మనుగడే లేదని ఆయన స్పష్టం చేశారు. .మహిళా సాధికారత అనేది నాణ్యమైన జీవితానికి దారితీసే అన్ని రంగాల నిర్ణయాత్మక ప్రక్రియలో మహిళలకు భాగస్వామ్య శక్తిని సూచిస్తుం దన్నారు. భారత ప్రభుత్వం 'బేటీ బచావో బేటీ పడావో', 'ఉజ్వల పథకం', 'మహిళా శక్తి కేంద్రాలు' వంటి మహిళలకు సాధికారత కల్పించే వివిధ పథకా లను ప్రారంభించి,మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించుకుంటు న్నారని తెలిపారు. మహిళల రాజకీయ, సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించు కోవడం జరిగిందన్నారు.అదేవిధంగా సోషల్ బిహేవియర్ చేంజ్ అంశంలో కీలకంగా వ్యవహరించిన, విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళా అధికారులకు ప్రశంసా పత్రాలు మెమొంటోతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కే నాగేశ్వరరావు డిఆర్డిఏ పిడి వి శివశంకర్ ప్రసాద్ సిడిపిఓలు మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు అత్యంత పకడ్బందీగా నిర్వహించాలి: పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్ లో తేటి



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 7 (ప్రజాపాలన ప్రతినిధి): బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఈనెల 15వ తేదీ నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పల్నాడు జిల్లాలో జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అధికారులను ఆదేశించారు.ఈ మేరకు పరీక్షల షెడ్యూల్ వివరాలను సోమవారం విడుదల చేశారు. కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాల్ లో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన షెడ్యూల్ ను జిల్లా కలెక్టర్ ప్రకటించారు. పల్నాడు జిల్లా వ్యాప్తంగా 30,530 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ తొలి ఏడాది, ద్వితీయ ఏడాది ప్రభుత్వం నిర్దేశించిన ఆయా పరీక్ష కేంద్రాలలో పరీక్షలకు హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఇంటర్మీడియట్ తొలి ఏడాది లో 14,008 మంది విద్యార్థులు, ద్వితీయ ఏడాది లో 15,228 మంది విద్యార్థులు ఒకేషనల్ విద్య ద్వారా ఇంటర్మీడియట్ తొలి ఏడాది లో 704 మంది, ద్వితీయ ఏడాదిలో 590 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు సంబంధించిన నిర్వహణ అధికారుల కమిటీ, వైద్యఆరోగ్య శాఖ అధికారులు, రవాణా, పోలీసు, ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రభుత్వ విధుల్లో పాల్గొని, ప్రశాంతంగా పరీక్షలు నిర్వహణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలు జరిగే కేంద్రాల్లో తప్పని సరిగా వైద్య ఆరోగ్య శాఖ టీం లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవసర మైన మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఏ.పి.ఎస్. ఆర్.టి.సి. పరీక్షలు జరిగే కేంద్రాలకు ప్రత్యేక బస్సు లను నడపాలన్నారు. పరిక్షా కేంద్రాలకు సకాలంలో వచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలన్నీ పరిశుభ్రం గా ఉండేలా ఆయా శాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. పరిక్షా కేంద్రాల్లో తప్పని సరిగా విద్యుతు, తాగు నీరు, బెంచీలు ఉ ండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరీక్షల్లో మాస్ కాపింగ్ కు తావు లేకుండా తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. సకాలం లో ప్రశ్నా పత్రాలు వచ్చేల సంబంధిత శాఖల అధికారులు చొరవ తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు పరీక్షా కేంద్రాలు, విద్యార్థుల వివరాలు, ప్రయాణ సౌకర్యం, పోలీస్ స్టేషన్ లో ప్రశ్నాపత్రాలు భద్రపరిచే అంశాలు వంటి వాటి పై ఆయా శాఖలకు చెందిన అధికారులతో చర్చించి ఆదేశాలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ఇంటర్మీడియట్ విద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన అన్ని మండలాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలు త్వరిత గతిన పూర్తి చేయాలి: పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 7 (ప్రజా పాలన ప్రతినిధి): ప్రభుత్వం నిర్దేశించిన అన్ని మండలాలలో అభివృద్ధి సంక్షేమ పథకాలను త్వరిత గతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని ఎన్.ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల పనితీరును, పురోగతిని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పనుల నివేదిక ఆధారంగా, తొలి 5 స్థానాలలో జిల్లాను నిలపాలని సూచించారు. ప్రధానంగా జగనన్న భుహక్కు,భూ రక్ష పథకం ద్వారా జరుగుతున్న ఈ సర్వే పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. భూ హక్కుల స్వచ్ఛీకరణ (ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్), భూ హక్కు పత్రాల పంపిణీ, సర్వే కొలతల దరఖాస్తుల పరిశీలన – పరిష్కారం, వ్యవసాయ భూముల పంపిణీ, ఎస్సీ,ఎస్టీల స్మశాన వాటికలో కోసం భూమి గుర్తింపు, వన్ టైం కన్వర్షన్, రెవెన్యూ కార్యాలయాలలో ఫేస్ రికగ్నిజేషన్ సిస్టమ్ రిజిస్ట్రేషన్ పనులు 100% పూర్తి చేయాలని ఆదేశించారు. స్పందన ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను నియమిత కాల పరిమితిలోపు పూర్తి చేయాలన్నారు. ఓటరు కార్డుకు ఆధార్ వివరాలు అనుసంధానం, ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు వంటి సమస్యల పరిష్కారం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. పనుల్లో ఎక్కడ జాప్యం లేకుండా చూడాలని సూచించారు. సమావేశంలో పులిచింతల ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వసంత బాబు, భూ సర్వే మరియు రికార్డుల పరిరక్షణ శాఖ ఏ.డి నాగ శేఖర్, రెవెన్యూ డివిజన్ అధికారులు (నరసరావుపేట) శేషి రెడ్డి, (సత్తెనపల్లి) రాజకుమారి, (గురజాల) అద్దయ్య, ఆయా మండలాల తాహశీల్దార్లు, కలెక్టరేట్ కార్యాలయ రెవెన్యూ శాఖ విభాగం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 7. (ప్రజా పాలన ప్రతినిధి)మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ మహిళా దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి . మంగళవారం మహాత్మా గాంధీ పట్టణ సమైక్య అధ్యక్షురాలు సయ్యద్ ఫాతిమా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు మన ప్రియతమ నాయకులు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు. రైల్వే ఫస్ట్ గేట్ సమీపంలో ఉన్న మున్సిపల్ గెస్ట్ హౌస్ లో పట్టణ మహిళా సమైక్య వారి ఆధ్వర్యంలో జరుగుతున్న మహిళా దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మహిళలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి .ఈ కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్ , ముదిరాజుల కార్పొరేషన్ డైరెక్టర్ స్వామి ,ఎన్ కే ఆంజనేయులు ,కందుల ఎజ్రా ,మల్లెల అశోక్ , పూర్ణ ,ఫాతిమా , శేషమ్మ, గోగుల శంకరమ్మ , బ్లెస్సినా ,అనీలా ,అనురాధ రెడ్డి ,బత్తుల లత ,మరియు వైఎస్సార్సీపీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




పల్నాడు జిల్లా నరసరావుపేట. మార్చి 7. ( ప్రజా పాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా లో స్థానిక పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా )భవన సముదాయ ఆవరణలో రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రం లో మహిళల చే స్వచ్ఛందంగా గా నడుపుతూ సామజిక సేవ చేస్తున్న స్వచ్ఛంద సేవచేస్తున్న వివిధ రంగాల ప్రతినిధులుకు మహిళా దినోత్సవం సందర్భంగా వారి సేవలను కొనియాడుతూ వారికి సన్మానం చేసి మెమెంటో ఇవ్వడం జరిగినది అని ట్రస్ట్ చైర్మన్ పూనూరి కృష్ణ కుమారి పేర్కొన్నారు. సన్మాన గ్రహీత ల లో ఒకరైన ఆర్.కె. దుర్గ పద్మజ మాట్లాడుతూ మా యన్. జి. ఓ రెండు వేల పద్నాలు గులో స్థాపించి రోడ్డు ప్రమాదాలనివారణకు రోడ్డు సేఫ్టీ ఎడ్యుకేషన్ ప్రధాన అంశం గా పనిచేయడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఈరోజు ఒక మహిళా స్వయంగా తన కాళ్ళ పై తను నిలబడి అనేక రంగాల్లో ముందుకు పోతున్న తరుణం లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం మహిళలకు అన్ని రంగాల్లో అత్యంత ప్రాధాన్యత నిస్తూ నామినేటెడ్ పోస్ట్ ల్లో యాభై శాతం మహిళలకే ప్రాధాన్యత నిస్తున్న తరుణం లో మన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి మొట్టమొదటి నుండి కూడా మహిళా సంస్థ ప్రతినిధులను ప్రోత్సహించు చున్నారు అని, అదేవిదంగా మన పార్లమెంట్ సభ్యులు లావు కృష్ణ దేవరాయలు కూడా మనల్ని ప్రోత్సహించు చున్నారు అని పేర్కొన్నారు.

## వైసీపీ అధ్వర్యంలో ఘనంగా అడపా బాబ్జీ ప్రథమ వర్ధంతి



గుడివాడ : స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అడపా బాబ్జి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం శరత్‌థియోటర్‌లోని వైసీపీ కార్యాలయంలో అడపా బాబ్జీ చిత్రపటానికి పలువురు పూలదండలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, జిల్లా నాయకులు మండలి హనుమంతరావు, ఎంవి నారాయణరెడ్డిలు మాట్లాడుతూ బాబ్జి సేవలను ఎన్నటికీ మరువలేమన్నారు. మంచి వ్యక్తి, మానవతా మూర్తి అయిన అడపా బాబి మృతి పార్టీకి, ముఖ్యంగా ఎమ్మెల్యే కొడాలి నానికి తీరనిలోంటన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాదాసు వెంకటలక్ష్మి, కొంకితల ఆంజనేయప్రసాద్, చుండూరి శేఖర్, వెంపటి సైమన్, మామిళ్ల ఎలిషా, అనుబంధ విభాగాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వాకర్స్ క్లబ్‌చే అన్నాదానం



గుడివాడ : ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ అధ్వర్యంలో మంగళ వారం స్థానిక బేతవోలులోని శాంతి వృద్ధుల అశ్రమంలో సభ్యులు గొరిపర్తి నాంచారయ్య జన్మదినోత్సవం సందర్భంగా నిత్యవసర సరుకులు, అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ప్రెసిడెంట్ ఈశ్వరి వెంకటేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు అర్జా ప్రసాద్, కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి చింత రామకృష్ణ, సభ్యులు బొగ్గవరపు తిరుపతయ్య, పర్వతనేనీ చంద్రశేఖరరావు, లింగం చిట్టిబాబు, బొప్పన కుటుంబరావు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న 2024 ఎన్నికలలో హ్యాట్రిక్ కొట్టబోతున్నాం..

## నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 7.(ప్రజా పాలన ప్రతినిధి): ఆంధ్రప్రదేశ్లో సీఎం జగన్ చేస్తున్న అభివృద్ధికి ఇస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారని నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి సోమవారం సాయంత్రం పట్టణంలోని 14వ వార్డులో పర్యటించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వార్డ్ కు విచ్చేసిన ఎమ్మెల్యే కి వార్డ్ వాసులు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు .ఇంటింటికి వెళ్లి అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. అభిమాన నేతపై ప్రజలు పూల వర్షం కురిపించి..మంగళ హారతులతో తమ ప్రేమను తెలియజేశారు. మూడేళ్ల జగనన్న పాలనలో జరిగిన మేలును ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కుటుంబం వైయస్సార్ ప్రభుత్వంలో సంతోషంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు చెప్పే మాటలు ప్రజలు మోసపోకుండా జాగ్రత్త పడుతున్నారని అన్నారు. రాజకీయాల్లో అవగాహన లేని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జిలు మాట్లాడటం వెరితనంగా ఉందని అన్నారు. రాష్ట్రాన్ని ప్రతి నియోజకవర్గాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి కుటుంబంలో ఒక సభ్యునిగా సీఎం జగన్ ఉన్నాడని అన్నారు. 175 నియోజకవర్గాల్లో కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని , నరసరావుపేట నియోజకవర్గంలో ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వృద్ధాప్య పెన్షన్లు ,వితంతువ పెన్షన్లు ఏర్పాటు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని , అమ్మఒడి, చేయూత వంటి పథకాలు ఎంతోమంది పేద పిల్లలు విద్యను అభ్యసించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈరోజు 14వ వార్డులో 70 కుటుంబాలు తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి రావడం సంతోష్ కరమని అన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధితో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రానున్న 2024 ఎన్నికలలో నరసరావుపేటలో మూడోసారి హ్యాట్రిక్ కొట్టబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో నిర్వహించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా



అమలాపురం మార్చి07 ప్రజాపాలన ప్రతినిధి.:అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని స్థానిక కలెక్టరేట్లోని మహిళా ఉద్యోగులతో అంబేద్కర్ కోనసీమ జిల్లా, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఈరోజు మంగళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అంతర్జాతీయ మహిళా దినోత్సవ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని ఆయన ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యో గులను తో పాటు జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు డి సి హెచ్ ఎస్ పద్మ శ్రీ రాణి కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మానసికంగా బలంగా తయారవ్వాలి:ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.:మహిళల లేనిదే జననం లేదని, గమనం లేదని, సృష్టిలో అత్యంత ప్రాధాన్యత మహిళలకు ఉందని, ముఖ్యంగా భారత దేశంలో మహిళకు ప్రత్యేక గౌరవం కల్పించి, ఉన్నత స్థానం ఇవ్వడం జరిగిందని. ఎక్కడ స్త్రీలు పూజింప బడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని, బిడ్డలకు జన్మనిచ్చి శారీరకంగా బలంగా ఉన్న మహిళలు మానసికంగా కూడా బలంగా తయారవ్వాలని విద్యావేత్త ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఆయన విశిష్ట అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ వేడుక కళాశాల ప్రిన్సిపాల్ ఇ. చంద్ర నాయుడు అధ్యక్షతన జరిగింది . ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా జగ్గంపేట తహసీల్దార్ బూసి శ్రీదేవి, జగ్గంపేట జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి, ఐ సి డి యస్, సి డి పి ఓ పూర్ణిమ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారత దేశం కర్మభూమి, పుణ్యభూమి, వేదభూమి అని , ఈ భూమి మీద స్త్రీ కి ఉన్న ప్రాధ్యాన్యత అనాది కాలంగా ఉందని అన్నారు. తహసీల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ చిన్న తనం నుండి మగ పిల్లలకు ఆడ పిల్లల పట్ల ఎలా సోదర భావంతో మెలగాలో తెలియజేస్తే ఈరోజు సమాజంలో జరుగుతున్న అకృత్యాలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. జడ్పీటీసీ బిందుమాధవి మాట్లాడుతూ స్త్రీ లేనిదే జననం లేదని అమ్మాయిలు మహిళలు ఉన్న ప్రాధాన్యత గుర్తించి మసలు కోవాలని అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి అన్నారు. సి డి పి ఓ పూర్ణిమా మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసుకోరాదని చట్ట రీత్యా నేరమని తెలియజేసారు. రఘురామ్ మాట్లాడుతూ స్త్రీలు శారీరికంగా స్త్రీ అనే భావం ఉండాలని ఆలోచనా ధోరణీ, తెగువ, ధైర్యం విషయంలో మగవారికి తీసిపోని విధంగా అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అమలాపురం పట్టణ వైపు వెళ్లిన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రమాదాలు నివారించండి



అమలాపురం మార్చి07 ప్రజాపాలన ప్రతినిధి :భట్నవిల్లి–పేరూరు బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు వేగవంతం చేసి ప్రమాదాలు నివారణ కొరకు భట్నవిల్లి వద్ద, మరియు ఎర్ర వంతెన సమీపంలో డివైడర్లు, ప్రమాద నివారణ సిగ్నల్ బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా సురక్షిత ప్రయాణాలకు అనువుగా బైపాస్ రోడ్డును నిర్మించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన బైపాస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి, గుత్తేదారులకు రోడ్డు నిర్మాణం మరియు వాహనదారుల రోడ్డు భద్రతపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన నిర్మాణ పనుల జాప్యాలపై ఆయన జాతీయ రహదారుల ఇంజనీర్లతో ఆరా తీసి మార్చి నెలాఖరు నాటికి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హి మాన్షు శుక్లా ఆదేశించారు. నూత నంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రధాన కేంద్రం అమలాపురం పట్టణంలో ట్రాఫిక్ ను బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించి ట్రాఫిక్ రద్దీని క్రమ బద్ధీకరించేందుకు వీలుగా ఈ యొక్క రోడ్డు సదుపాయాన్ని వాహనదారులు, వాహన చోదకులకు అందుబాటులో తేవాలని ఆయన ఆదేశించారు. ఇకపై రోడ్డు నిర్మా ణంలో ఎటువంటి జాప్యాలకు తావు లేకుండా పూర్తి చేసి పట్టణంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు అందుబాటులో తేవాలని అధికారులు ఇంజనీర్లకు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల అథారిటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ సాయి శ్రీనివాసు, సహాయక ఇంజనీర్ పురుషోత్తం, స్థానిక మండల తాసిల్దార్ పి శ్రీ పల్లవి, స్థానిక అధికారులు గుత్తేదారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని ఘనంగా సన్మానించిన ఎస్టి నాయకులు



పల్నాడు జిల్లా .నరసరావుపేట. మార్చి 7. (ప్రజా పాలన ప్రతినిధి): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో , ప్రియతమా నేత ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల పక్షపాతి నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ పల్నాడు,బాపట్ల,ప్రకాశం 3 జిల్లాల జోనల్ ఇంచార్జ్ గా ఎన్నికైన పాలపర్తి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ని ఘనంగా సన్మానించడం జరిగింది,ఎమ్మెల్యే కి అభినందనలు తెలిపారు. నూతన బాధ్యతలు చేపట్టిన పాలపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారంతో ఈ పదవి వచ్చిందని జోనల్ ఇన్చార్జిగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉందని మరోసారి రుజువు చేసిందని వెంకటేశ్వరరావు అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్టి సామాజిక వర్గానికి చెందిన నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే జగన్ ధ్యేయం: బియ్యపు మధుసూదన్ రెడ్డి



శ్రీకాళహస్తి. ప్రజాపాలన న్యూస్ :శ్రీకాళహస్తి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈరోజు శ్రీకాళహస్తి మండల సచివాలయ కన్వీనర్లు, గృహసారథుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మార్చి 18వ తేదీ నుండి నిర్వహించ తలపెట్టిన "మా నమ్మకం నువ్వే జగన్" కార్యక్రమాన్ని అందరూ సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల స్టిక్కర్లను వారి గృహాల తలుపులకు అతికించి అభిప్రాయాలను సేకరించాలన్నారు అలాగే గత ప్రభుత్వ పాలనలో పథకాలతో జన్మభూమి కమిటీలు, టిడిపి నాయకులు ఎలా జోబులు నింపుకున్నారో, ప్రస్తుత మన ప్రభుత్వ పాలనలో ఇంటి ముందుటకే పథకాలు వాలంటీర్లు అందజేస్తున్న తీరును చాటి చెప్పాలన్నారు. తద్వారా గత ప్రభుత్వానికి మన వైయస్సార్సీపీ ప్రభుత్వానికి నడుమ ఉన్న తేడాను ప్రజలు గ్రహించేల చేయాలన్నారు. అలాగే రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్యాం ప్రసాద్ రెడ్డి మరియు చంద్రశేఖర్ రెడ్డి నీ ప్రతి ఒక్కరు ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యధిక మెజార్టీ వచ్చేలా చూడాలన్నారు తమ పరిధిలోని గ్రామాలలో పట్టభద్రులను గుర్తించి ఓటు వేయమని అభ్యర్థించాలని కోరారు. జగనన్న అమలు చేస్తున్న పథకాలను అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించాలని, అలాగే దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి సుమారు 6 లక్షల మంది పైగా నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించారని పట్టబద్రుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వయ్యాల కృష్ణారెడ్డి, జడ్పిటిసి సుబ్బారెడ్డి, వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ గోవిందరెడ్డి, ఊట రమేష్, మునిరత్నం,గోపి గౌడ్, అంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## 9, 10వ తేదీలలో నిర్వహిస్తున్న ధర్నాకు సిపిఐ సంపూర్ణ మద్దతు



బాపట్ల జిల్లా ప్రజా పాలన మార్చి. 7:ఉద్యోగ,ఉపాధ్యాయులపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపు దోరణితో వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని సకాలంలో జీతాలు చెల్లించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు నిర్వహించే బాపట్ల జిల్లా కలెక్టరేట్ల వద్ద ఈనెల 9,10వ తేదీలలో నిర్వహిస్తున్న ధర్నాకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని సిపిఐ ఏరియా కార్యదర్శి తెలిపారు.

## కేరళలో రెవరెండ్ గౌరవ పథం అందుకున్న పాస్టర్ పినిపే కరుణ కుమార్



అయినవిల్లి మార్చి 07 ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బి అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజకవర్గమైన అయినవిల్లి మండలం ముకేశ్వరం తాడి తాతారావు నగర్ కు చెందినపాస్టర్ పినిపే కరుణ కుమార్, కేరళ లోగోల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ బీబీసీ మినిస్ట్రీస్ ద్వారా ఆదివారం రెవరెండ్ గౌరవ పథం అందుకున్నారు. కరుణ కుమార్ క్రైస్తవ సువార్త బోధకుడిగాగత 13 సంవత్సరములు దేవుని సేవలో విరామము లేకుండా ప్రయాస పడుచూ ,నాల్గు సంఘ ములకు సంఘ కాపరి గా నడిపిస్తూ, అమలాపురం ఏరియా కు బిబిసి సూపర్ వైజర్ గా కొంతమందికి సేవకులకు నాయకునిగా, పలు ప్రాంతాల్లో ఉజ్జీవ ప్రసంగీకునిగా వాడబడుచు ప్రభు పరిచర్య లో బహు అలుపు ఎరుగని సేవ చేయుచున్న పాస్టర్ పినిపే కరుణ కుమార్ ను , భారత్ బైబిల్ చర్చ్, ముక్తేశ్వరం (టి టి ఆర్ నగర్) సంఘం వారు ఈ మంగళవారం లోగోల్ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ బీబీసీ మినిస్ట్రీస్ కేరళ వారు గుర్తించి రెవరెండ్ గా ఆర్డినేషన్ చేసేన శుభసందర్భంగా సంఘ సభ్యులు వారికి అభనందనలు తెలిపారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలలో పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించండి



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి:మార్చి 13వ తేదీన జరగబోయేఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరు నేటి శ్యాం ప్రసాద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఏర్పేడు మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు నల్ల పాలెం శివయ్య ఏర్పేడులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో నల్ల పాల్యం సుబ్రహ్మణ్యం రెడ్డి , షణ్ముఖ సుందరం నల్ల పాలెం పవన్ కుమార ముని రాజమ్మ పూజారి రమేష్ కుమార్ తుపాకుల మానస అలంధారి ఈశ్వరి సుధాకర్ తదితరులు ఎన్నికల ప్రచారం లో పాల్గొన్నారు.

## కాపు సంక్షేమ సేన పల్నాడు జిల్లా అధ్యక్షులుగా గాలి రామిశెట్టి రామకృష్ణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట. మార్చి 7 (ప్రజా పాలన ప్రతినిధి)ఆంధ్ర రాష్ట్ర కాపు సంక్షేమ సేన అధ్యక్షులు, మాజీ మంత్రి చేగొండి హరిరామ జోగయ్య ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులుగా రామిశెట్టి రామకృష్ణ ని నియమించినట్లు కాపు సంక్షేమ సేన ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం ప్రకారం ఈ మేరకు ఈ రోజు సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాపు సంక్షేమ సేన పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎంపికైన రామి శెట్టి రామకృష్ణ మాట్లాడుతూ తన పై నమ్మకంతో పదవి కట్టబెట్టిన హరిరామ జోగయ్య, జనరల్ సెక్రెటరీ గంధం లక్ష్మీ సత్య శేఖర్ మరియు ఉమ్మడి గుంటూరు జిల్లా కాపు సంక్షేమ సేన అధ్యక్షులు బండికల్లు శ్యామ్ ప్రసాద్ లకు ఆశీస్సులతో కాపు సంక్షేమ సేన లకు కృతజ్ఞతలు తెలిపారు. కాపు, బలిజల కోసం తాను శక్తివంచన లేకుండా కుల అభివృద్ధి కోసం కృషి చేస్తానన్నారు.

## 48 రోజులుగా కోనసాగుతున్న అన్న క్యాంటీన్



గుడివాడ : వెనిగండ్ల పౌండేషన్ అధినేత ఎన్ఆర్ఐ వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నడుస్తున్న అన్న క్యాంటీన్‌కు ప్రజల నుండి రోజురోజుకు విశేష ఆదరణ లభిస్తుంది. మంగళవారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ద్వారా పులుపురుకు ఉచితంగా భోజనాలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పౌండేషన్ సభ్యులు సోనీ, బొంబాయి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సారా పై సమరం




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: సారా పై సమరానికి గ్రామం ఒక్కటైనది. మహమ్మారి నిర్మూలించడానికి యువత నడుం బిగించింది. నాటు సారా నిర్మూలనకు గ్రామం సారా పై సమరం ప్రకటించింది. వివరాల్లోకి వెళ్తే కాకినాడ జిల్లా గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామం విచ్చలవిడిగా విక్రయిస్తున్న నాటు సారా నిర్మూలనకు సారా పై సమరం నినాదంతో ముందుకొచ్చారు. గ్రామంలో ఈ మహమ్మారికి బానిసలు అవుతున్న వారికి అవగాహన కల్పించేలా గ్రామ సర్పంచ్ సురేష్ బాబు, ఉప సర్పంచ్ గండికోట శ్రీను ఆధ్వర్యంలో గ్రామంలోని యువత, గ్రామస్తులతో కలిసి ప్లకార్డ్ లతో సారా పై సమరానికి శ్రీకారం చుట్టారు. గ్రామసచివాలయానికి చేరుకొని అక్కడ గ్రామ పంచాయితీ సెక్రటరీ, డిజిటల్ అసిస్టెంట్ లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యంత ప్రమాదంగా మారిన నీలాద్రిరావుపేట జంక్షన్



జగ్గంపేట ప్రజా పాలన ప్రతినిధి: గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట వద్ద రోడ్డు ప్రమాదం జగ్గంపేట నుంచి బైక్ మీద కడియపులంక వెళుతున్న ఇద్దరు వ్యక్తులు నీలాద్రిరావుపేట వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం ఢీకొంది బైక్ నడుపుతున్న వ్యక్తి అక్కడిఅక్కడే మృతి చెందారు వెనక ఉన్నటువంటి వ్యక్తికి గాయాలు అయ్యాయి. మృతి చెందిన వ్యక్తి కడియపులంక గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించరు. విషయం తెలుసుకున్న గండేపల్లి ఎస్ ఐ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు

## ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ అన్నారు. మంగళవారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి పంచాయతీ వద్ద కాకినాడ రోడ్డు ఆటో డ్రైవర్స్, యూనియన్ నాయకులతో ఎస్ఐ విద్యాసాగర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు మీయొక్క వాహనానికి లైసెన్స్ మరియు రికార్డులు సక్రమంగా కలిగి ఉండాలన్నారు. ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదన్నారు. ముందు సీటులో పాసింజర్లను కూర్చోబెట్టవద్దన్నారు. డ్రైవర్లంతా యూనిఫామ్ ధరించాలన్నారు. యూనిఫామ్ వేసుకోవడం వల్ల మీకు,మీ వృత్తికి హుందాతనంగా ఉంటుందన్నారు. అదేవిధంగా గంజాయి, సారా, గుట్కా వంటి నిషేధిత పదార్థాల ను ఆటోలలో ప్రయాణికుల ముసుగులో తరలిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదేవిదంగా లివేగం కన్నా ప్రాణం మిన్నలి అనే నానుడి మీరందరు పాటించాలని జగ్గంపేట ఎస్సై తెలియచేశారు.

## సామినేని విశ్వనాథం వర్ధంతి సందర్భంగా బ్రెడ్ పాలు పండ్లు పంపిణీ



జగ్గయ్యపేట మార్చి 7 ప్రజాపాలన ప్రతినిధి: సామినే ని విశ్వనాథం వర్ధంతి సందర్భంగా వాణిజ్య విభాగం అధ్యక్షులు చారగుండ్లకొండ ఆధ్వర్యంలో హాస్పటల్ నందు బాలింతలకు,రోగులకు బ్రెడ్లు,పాలు,పండ్లు, చి న్నారులకు దోమల తెరలను నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుల సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు పంపిణీ చేశారు.

# గడప గడపకు మన ప్రభుత్వం

గుంటూరు , మార్చి ,7 ప్రజా పాలన ప్రతినిధి: పశ్చిమ నియోజకవర్గంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగ ,సోమవారం సాయంత్రం మన గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు మద్దాళి గిరిధర్ రావు గారి అద్వర్యంలో స్థానిక 25వ డివిజన్ కార్పొరేటర్ చంద్రగిరి కరుణకుమారి గారి నేత్రుత్వంలో 77 వ సచివాలయం లో మూడవ రోజు కాలనీ రోడ్ లో జోసెఫ్ నగర్ కమ్యూనిటీ హాల్ వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు మద్దాళి గిరిధర్ రావు గారు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు తిరిగి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకుని వాటిని సదరు అధికారుల ద్వారా అక్కడిక్కడే పరిష్కరించే విధంగా



మద్దాళి గిరి గారు అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా మద్దాళి గిరిధర్ రావు గారు మాట్లాడుతూ దేశంలో మరే రాష్ట్రం లో ఊహించని విధంగా మన రాష్ట్రంలో సామాజిక మహా విప్లవానికి శ్రీకారం చుట్టింది మన ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పూర్తి శాచ్యురేషన్ పద్ధతిలో, అత్యంత పారదర్శకంగా, అవినీతీ, వివక్షా లేకుండా సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందేలా ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. అదేవిధంగా దేశ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విప్లవాత్మక చర్యలతో ఆయా వర్గాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అభివృద్ధికి బాటలు వేసిన ఏకైక ప్రభుత్వం వైసార్ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో మరింత వేగంగా మరియు నిరవధికంగా అమలు చేసేవిధంగా వై ఎస్ ఆర్ ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా రాష్ట్రమంతా అభివృద్ధి చేయాలని ఆకాంక్షిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు చరిత్రలో ఏ నాయకుడు చేయని పాదయాత్ర వైఎస్ జగన్ చేశారని, రెండు కోట్ల మంది ప్రజలను స్వయంగా కలిసి వారి కష్టాలను తెలుసుకొని హామీలన్నింటినీ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతోందని... ప్రతీ గడపకు వెళ్ళి ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్న పథకాలు మరించి ప్రజలకు వివరించి ఎవరెవ్వరికి ఏయే పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకుంటునామని అన్నారు. అర్హత ఉండి అందకపోతే అక్కడే ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ చంద్రగిరి కరుణా కుమారి గారు, కొండలు గారు, సుందర రావు గారు, చక్రి గారు, బాలి రెడ్డి గారు, ఉపేంద్ర గారు, కాసిరెడ్డి గారు, రాగవమ్మ గారు, మామిడి వెంకటేశ్వర్లు, హరి హర రావు, జ్యోతి గారు, ఝాన్సీగారు, సౌజన్య గారు మరియు 25వ డివిజన్ పరిధిలో ఉన్న ముఖ్య నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, అభిమానులు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గం లో ఉన్న డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు, డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నగర కమిటి అనుబంధ కమిటీల ముఖ్యనాయకులు, వివిధ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు %డ% డైరెక్టర్ లు పాల్గొన్నారు.

## హరితా కాలనీలో రోడ్లు, కాలువలు నిర్మించాలి



రాజమహేంద్రవరం: ప్రజాపాలన ప్రతినిధి: హరితా కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలని,వీధి లైట్లు వెలిగేలా చర్యలు చేపట్టాలని కాలనీ డెవలప్మెంట్ అండ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అధ్యక్షుడు ఎలుబంద రాజు అధ్యక్షతన జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశం ఈమేరకు తీర్మానించింది. సమావేశంలో కార్యదర్శి ఎస్.ఎన్.రాజ్ కుమార్, సంయుక్త కార్యదర్శి అడపా బ్రహ్మానందం,సలహాదారు గుల్లిపల్లి వెంకటేశ్వరరావు, కోశాధికారి కర్రి రాఘవేంద్రరావు, కార్యవర్గ సభ్యులు ఉల్లి వెంకటేశ్వరరావు,ఆరాధ్యుల శ్రీను, భీమశంకరం, సురేంద్ర బాబు,నక్క విజయసాగర్, రాఘవేంద్రరావు,కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజెండాపై చర్చించి పలు తీర్మానాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. దివాన్ చెరువు లోని సర్వే నెంబర్ 630/2పి,631 (పి),618 లలో దివంగత సిరిగినీది అప్పలస్వామి కుటుంబ సభ్యులు హరితా హౌసింగ్ వారితో కలిసి వేసిన లే-అవుట్ లో ఎంత భూమి కమర్షియల్ భూమిగా మార్పు చేయబడింది,ఎంత భూమి చట్ట ప్రకారం సామాజిక స్థలంగా ప్రభుత్వానికి అప్పగించారనే విషయాన్ని సమాచార హక్కు చట్టం ప్రకారం పంచాయతీ కార్యదర్శి,సబ్ కలెక్టర్ నుంచి తెలుసుకోవాలని సమావేశం తీర్మానించింది. గతంలో దివాన్ చెరువు పంచాయతీ వారు హరితా కాలనీలో ఖాళీ స్థలాలను పంచాయతీకి అప్పగించాలని నోటీసులు ఇచ్చారు.ఆ విషయంలో జరిగిన ప్రోగ్రెస్ ను పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకుని నివేదిక ఇవ్వాలని కోరుతూ తీర్మానించారు.

## మున్సిపల్ ఆప్కాస్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి




విజయవాడ ,ప్రజాపాలన ప్రతినిధి : యస్ జ్యోతి బసు సీఐటీయూ సిటీ అధ్యక్షులు ఆధ్వర్యంలో మున్సిపల్ ఆప్కాస్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిన్ యూనియన్ సిఐటియు వారి ఆధ్వర్యంలో విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ బాబురావు సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మున్సిపాలిటీలో ఆప్కోస్ ద్వారా పనిచేస్తున్న ఐదు వేల మంది కాంట్రాక్టు కార్మికులలో అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు ఏప్పటినుంచో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అటువంటిది జగన్మోహన్ రెడ్డి వీరికి సంక్షేమ పథకాలు రద్దు చేయడం దుర్మార్గమైన చర్య అనీ మున్సిపల్ కార్మికులు అత్యంత కష్టమైన ప్రమాదకరమైన పరిస్థితులలో పనులు చేస్తారని అటువంటి మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం దారుణమని వీరికి ప్రస్తుతం కటింగులు పోను 13 వేల రూపాయల జీతం మాత్రమే ఇస్తూ సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని, 11వ పిఆర్సి ప్రకారం వీరికి 25వేల వేతనం ఇవ్వాలని కానీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని జగన్ ఎన్నికల హామీలలో కాంట్రాక్ట్ కార్మికులను అందరినీ పర్మినెంట్ చేస్తానని చెప్పారని కానీ నాలుగు సంవత్సరాలు గడిచిన ఆ దిశగా ఆలోచించడం లేదని అర్హులైన ఆప్కోస్ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేసే వరకు భవిష్యత్తులో పోరాటం చేస్తామని తెలిపారు. మున్సిపల్ అధికారులు ప్రస్తుతం అందుబాటులో లేని కారణంగా సి ఎం హెచ్ ఒ రత్న వలి కి మెమోరాండంను సాయంత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ప్రవీణ్ సిఐటియు నగర ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు 20 మంది కార్మికులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వారోత్సవాల్లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి




గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి : మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు గన్నవరం గౌరవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు 12వ అదనపు మెట్రోపోలిటన్ మేజిస్ట్రేట్ వారి కోర్టు నందు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాసరి భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథులుగా విచ్చేసిన గన్నవరం అదనపు జూనియర్ సివిల్ జడ్జి శిరీష సమావేశ ములో పాల్గొన్న మహిళ లందరికీ గులాభిలను అందించి శుభాకాంక్షలు తెలియజేసి మహిళల రక్షనకు ఉన్న ప్రతేక చట్టాలగురించి, రాజ్యాంగం మహిళలకు కల్పించిన హక్కుల గురించి మహిళలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు అమర్తల సోమేశ్వర రావు, మహిళా న్యాయవాది వాసవి, మరియు సీనియర్,జూనియర్ న్యాయవాదులు, కక్షిదారులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్టంలో ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి:ఎమ్మెల్యే మొండి తోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల మార్చ్7 ప్రజా పాలన ప్రతినిధి: మండలప రిధిలోని పరిటాల గ్రామంలో మంగళవారం "గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పనితీరును వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగు తుందని , ప్రతి హామీ అమలు చేస్తూ ప్రజలకు సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అండగా నిలుస్తున్నారని తెలిపారు , ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడం తో పాటు ప్రజలకు పాలనా ఫలాలు అందుతున్న తీ రు తెలుసుకున్నారు ,ఇంకా సమస్యలు ఉంటే పరి ష్కారానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వయం గా ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారని ప్రజలతో నాయకులు, అధికారులు మమేకం కావడమే ముఖ్య ఉద్దేశమన్నారు ,అవినీతికి తావులేని పాలతో ప్రజల కు మేలు జరుగుతుంటే ప్రతిపక్షాలు సహించలేకపో తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు ,ప్రభుత్వంపై బు రద చల్లి ప్రయోజనం పొందాలని కూయుక్తులు పన్ను తున్నాయని -ప్రజలకు మంచి చేయడమే తమ ప్రభు త్వ ధ్యేయమని చెప్పారు ,ఎన్ని అవంతరాలు ఎదు రైనా రాష్ట్ర అభివృద్ధికి -ప్రజా సంక్షేమానికి సీఎం కట్టు బడి ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ స ర్పంచ్ యద్దనపూడి జోష్ణ, ఎంపీపీ మలక్ బషీర్, జ డ్పిటిసి వేల్పుల ప్రశాంతి రమేష్, , వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు ,సచివాలయ సిబ్బంది ,పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రదాత సర్దార్ సామినేని విశ్వనాథం :సామి నేని వెంకట కృష్ణ ప్రసాద్ బాబు



జగ్గయ్యపేట మార్చి 7 ప్రజా పాలన ప్రతినిధి సామినే ని విశ్వనాథం వర్ధంతి సందర్భంగాస్థానిక బస్టాండ్ వ ద్ద, ఎస్.జి.ఎస్. కళాశాల వద్ద ఉన్న సర్దార్ సామినేని విశ్వనాథం విగ్రహానికి ఆయన మనవడు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభానుతనయులు నియోజక వర్గ యువజన నాయకులు సామినేని వెంకట కృష్ణ ప్ర సాద్ బాబు పలువురు నాయకులతో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారుఅనంతరం మాట్లాడు తూ సర్దార్ సామినేని విశ్వనాథం జగ్గయ్యపేటకు నా డు చేసిన అభివృద్ధి నేటి తరాలు స్ఫూర్తిగా తీసు కొని ముందుకు పోవాలని సూచించారు. అదేవిధంగా ఆ యన ఆశయాల సాధనలో మనమంతా ముందుకు పోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ చై ర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్ తుమ్మల ప్ర భాకర్,పట్టణ అధ్యక్షులు ఆకుల శ్రీకాంత్ బాజీ, రా మ కృష్ణ,మోరే బాబి,శేషం ప్రసాద్,తాళ్లూరు వెంకటేశ్వర్లు ,తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొ న్నారు.



# ఇక్కడ వెంకటేష్ మహా.. అక్కడ అతను



రెండు రోజులుగా టాలీవుడ్ యువ దర్శకుడు వెంకటేష్ మహా తెలుగు సోషల్ మీడియాలో టాప్ ట్రెండింగ్ టాపిక్గా మారిపోయాడు. ఒక రౌండ్ టేబుల్ ఇంటర్వ్యూ సందర్భంగా కమర్షియల్ సినిమాల మీద వెటకారాలు ఆడుతూ అతను చేసిన వ్యాఖ్యలు పెద్ద దుమారానికే దారి తీశాయి. ముఖ్యంగా ఇండియన్ ఫిలిం హిస్టరీలోనే అతి పెద్ద కమర్షియల్ సక్సెస్లో ఒకటిగా నిలిచిన 'కేజీఎఫ్' సినిమా గురించి అతను చేసిన వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి.మరికొన్ని వ్యాఖ్యలు కూడా విమర్శలకు దారి తీశాయి. తన మాటలను అర్థం చేసుకున్న కన్నడిగులు వెంకటేష్ మహా మీద విరుచుకుపడుతున్నారు. కేజీఎఫ్ సక్సెస్ చూసి టాలీవుడ్ దర్శకులు ఓర్వలేకపోతున్నారని.. ప్రశాంత్ నీల్ మీద అక్కసుతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని వాళ్లు ఎద్దేవా చేస్తున్నారు.ఇదే సమయంలో ఒక కన్నడ స్టార్ హీరో మన దర్శక ధీరుడు రాజమౌళి గురించి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశం అవుతున్నాయి.కన్నడలో పెద్ద స్టార్ హీరోల్లో దర్శన్ ఒకడు. మనం పది ఇరవై ఏళ్ల ముందు తీసిన రొటీన్ రొడ్డకొట్టుడు మాస్ మసాలా సినిమాలనే అతను ఇప్పటికీ రిపీట్ చేస్తుంటాడు. మన మసాలా సినిమాలను రీమేక్ చేయడం.. సొంతంగా కూడా అలాంటి రొటీన్ సినిమాలే చేయడం.. ఇదీ దర్శన్ వరస.ఐతే తాజాగా ఒక ఇంటర్వ్యూలో రాజమౌళిని తక్కువ చేసేలా మాట్లాడాడు దర్శన్. రాజమౌళి పేరెత్తగానే అందరూ ఆహా ఓహో అంటుంటారని.. ఆయనేమీ ఎక్స్ట్రార్డినరీ డైరెక్టర్ కాదని దర్శన్ అన్నాడు. రాజమౌళి కేవలం ఒక దర్శకుడు మాత్రమే అని అతనన్నాడు.ఐతే దర్శన్ చేసే సినిమాలు ఎంత మూసగా ఉంటాయో అందరికీ తెలిసిందే కాబట్టి.. అలాంటి హీరో మగధీర ఈగ బాహుబలి ఆర్ఆర్ఆర్ చిత్రాలతో ఇండియన్ సినిమాను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన రాజమౌళి గురించి ఇలా మాట్లాడ్డం ఏంటంటూ మన ఫ్యాన్స్ అతడి మీద విరుచుకుపడుతున్నారు. ఓవైపు కన్నడిగులు వెంకటేష్ మహాను టార్గెట్ చేస్తుంటే.. అదే సమయంలో మన వాళ్లు దర్శన్ను లక్ష్యంగా చేసుకున్నారు.

# "హరిహర వీరమల్లు" షూట్ పై లేటెస్ట్ బజ్.!




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నిధి అగర్వాల్ హీరోయిన్ గా విలక్షణ దర్శకుడు క్రిష్ జాగర్లమూడి తెరకెక్కిస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా సినిమా "హరిహర వీరమల్లు" కూడా ఒకటి. మరి పవన్ కెరీర్ లో మొదటి పాన్ ఇండియా సినిమా ఇది కావడం భారీ బడ్జెట్ తో ప్లాన్ చేస్తుండడంతో పవన్ కెరీర్ లో ఈ ప్రాజెక్ట్ ప్రతిష్టాత్మకంగా మారింది.అయితే ఇప్పుడు పవన్ ఈ సినిమా మినహా మిగతా సినిమాల షూటింగ్స్ లో బిజీగా ఉండగా ఈ సినిమా సంగతి ఏంటా అని చాలా మంది అనుకుంటున్నారు. అయితే లేటెస్ట్ గా సినిమా షూట్ కి సంబంధించి లేటెస్ట్ అప్డేట్ తెలుస్తుంది. ఏ సినిమాకి అయితే ఇంకా దాదాపు 20 నుంచి 40 రోజుల మేర షూటింగ్ బాలన్స్ ఉందట.అలాగే వి ఎఫ్ ఎక్స్ పార్ట్ ఎక్కువగా ఉంటుంది అని అలాగే పవన్ ఎప్పుడు జాయిన్ అవుతారు అనేది ఈ మార్చ్ 14 తర్వాత అయితే క్లారిటీ రానుంది అని పవన్ వర్గాలు చెప్తున్నాయి. మరి పవన్ జాయిన్ అయ్యే దాని బట్టి షూట్ పై అయితే మరింత క్లారిటీ రానుంది అని చెప్పాలి.


# జనాలు హిట్ చేసినా.. ఇంత పెంట అవసరమా?



ఇటీవల కాలంలో సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ రేటు చాలావరకు తగ్గిపోయింది అనే కామెంట్స్ కూడా ఎక్కువగానే వస్తున్నాయి. ఒకవేళ ఆ సినిమా చాలామంది జనాలు చూసి సక్సెస్ అయినా కూడా వాటిని నిందించే ప్రయత్నం చేస్తున్నారు. వెంకటేష్ మహా చేసిన కామెంట్స్ ఏ స్థాయిలో వైరల్ అవుతున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఒక కేజీఎఫ్ సినిమానే కాదు గతంలో చాలా కమర్షియల్ సినిమాలు ఇంతకంటే కమర్షియల్ జోన్ లో వచ్చాయి. కంటెంట్ అనేది అసలు ఎవరికి అవసరం అనే విషయం కూడా ఇప్పుడు పరిగణలోకి తీసుకుంటున్నారు.ఒక సినిమా అనేది సగటు ఆడియన్ ఎందుకు చూడాలి అనే ఆలోచనను ఎవరు నిర్ణయించాలి? అసలు ఆడియన్స్ దృష్టి కోణం పై జడ్జిమెంట్ ఎందుకు? అసలు ఎలాంటి సినిమా చూడాలి? ఏ సినిమా చూడాలి అనే నిర్ణయం కూడా ఒకరి చేతిలో ఉండాలా? అనే ప్రశ్న రాకుండా ఉండదు. ఇటీవల కేజీఎఫ్ సినిమాపై దర్శకుడు వెంకటేష్ మహా చేసిన వ్యాఖ్యలు కరెక్ట్ అని మరికొందరు కూడా కామెంట్ చేస్తున్నారు.నిజానికి వెంకటేష్ చెప్పింది కరెక్ట్ కావచ్చు. చాలామంది తిడుతున్న తర్వాత కూడా ఆయన నేను చెప్పింది కరెక్ట్ అని ఒప్పుకుంటున్నారు. కాకపోతే వాడిన భాష కరెక్ట్ కాకపోవచ్చు అని మళ్లీ ఆ విషయంలో క్షమాపణ చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నారు.అయితే వెంకటేష్ చెప్పింది కరెక్ట్ అనే విషయం గురించి ఆలోచిస్తే.. కేజీఎఫ్ క్యారెక్టర్ నీచ్ కమీన్ కుత్తే అంటూ అందులో ఉన్న తల్లిపాత్ర కూడా కరెక్ట్ కాదు అంటూ అలాంటి పాత్రలను చూసి జనాలు చప్పట్లు కొట్టడం అనేది కూడా కరెక్ట్ కాదు అని ఆయన మాట్లాడిన విధానం ఎంత మాత్రం కరెక్ట్ కాదు. ఆ సినిమా కథ గురించి చెబుతూ.. జనాలు చప్పట్లు కొట్టారు అని వెంకటేష్ మహా అన్నాడు. అంటే జనాలకు సినిమా చూడడం రాదా?.. రానిదే మంచి అంశాలు ఉన్న ఎన్నో సినిమాలు హిట్ అయ్యాయా? జాతిరత్నాలు సినిమాలో నిజానికి ఏమి కంటెంట్ లేదు అంటారు. అయినా జనాలు చూసి నవ్వుకుని హ్యాపీగా బయటకు వచ్చారు. అలాంటి సినిమా నచ్చనంత మాత్రానా.. సినిమాను మెచ్చిన వాళ్ళు కూడా నచ్చలేదు అని అనడం ఎంతవరకు కరెక్ట్ అనేది వారే ఆలోచించుకోవాలి. సగటు ప్రేక్షకుడు ఎవరైనా సరే బయట ప్రపంచాన్ని మర్చిపోయి ఒక 200 రూపాయలతో రెండు గంటలు సమయాన్ని వెచ్చించాడు అంటే ఆ సినిమా తనను తాను మర్చిపోయేలా చేయాలి అని అనుకుంటాడు. అలాంటి ఆడియోన్ చప్పట్లు కొట్టడం ఈలలు వేయడం అనేది అతని ఇష్టం. కేరాఫ్ కంచరపాలెం సినిమా అతనికి అలాంటి ఆనందాన్ని ఇవ్వలేదు అంటే అది అతని సమస్య కాదు. అతనికి ఏ సినిమా నచ్చితే ఆ సినిమాకు వెళ్తాడు. ఆ విషయంలో ఎవరు కూడా ఆడియన్స్ ను నిందించేందుకు అర్హులు కాదు.ఒకప్పుడు సుకుమార్ కూడా వన్ నేనొక్కడినే విషయంలో ఆడియన్స్ పై ఒక విధంగా ఇదే తరహాలో అప్సెట్ అయ్యాడు. కానీ ఆ తర్వాత ఆయన అసలు ఎక్కువ మంది ఆడియన్స్ నా సినిమా చూడాలి అంటే నేను ఏం చేయాలి అనే విధంగా ఆలోచించి మళ్లీ చేసిన పొరపాట్లు చేయకుండా రంగస్థలం పుష్ప సినిమాలను తెరపైకి తీసుకువచ్చాడు.

# "సార్పట్ట 2" కి అతడి వర్క్ ఉండదా?

గత కరోనా టైం లో అనేక ఇంట్రెస్టింగ్ చిత్రాలు అన్నీ కూడా ఓటిటి లోనే రిలీజ్ అయ్యిన సంగతి తెలిసిందే. వాటిలో కొన్ని చిత్రాలు మాత్రం థియేటర్స్ లో రిలీజ్ చేసి ఉంటే బాగున్ను అని ఫీల్ అయ్యినవారు కూడా చాలా మంది ఉన్నారు. మరి అలాంటి చిత్రాల్లో దర్శకుడు పా రంజిత్ ఆర్య హీరోగా చేసిన ఇంట్రెస్టింగ్ పీరియాడిక్ బాక్సింగ్ డ్రామా "సార్పట్ట" కూడా ఒకటి. అయితే ఈ చిత్రం పా రంజిత్ కెరీర్ లో బెస్ట్ వర్క్ గా నిలవగా తెలుగు ఆడియెన్స్ ని కూడా ఈ చిత్రం అమితంగా ఇంప్రెస్ చేసింది.అయితే నిన్ననే ఈ క్రేజీ ప్రాజెక్ట్ కి రెండో భాగాన్ని కూడా అనౌన్స్ చేయగా ఈ అప్డేట్ క్రేజీ గా మారింది. అయితే ఈ అనౌన్సమెంట్ తో పాటుగా ఓ ఊహించని టాక్ కూడా తమిళ సినీ వర్గాల నుంచి అయితే మొదలైంది. మొదటి సినిమాకి తన మ్యూజిక్ తో ప్రాణం పోసిన సంతోష్ నారాయణన్ అయితే ఈ కొత్త సినిమాకి వర్క్ చేయడం లేదని రూమర్స్ తమిళ్ సినీ వర్గాల నుంచి వినిపిస్తున్నాయి. మరి ఇది ఎంతవరకు నిజం అనేది తెలియాల్సి ఉంది.





# సల్మాన్ ఖాన్ సినిమాలో రామ్ చరణ్



సల్మాన్ ఖాన్ హీరోగా పూజా హెగ్డే హీరోయిన్ గా కిసీ కా భాయ్ కిసీ కా జాన్ అనే ఒక సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. తెలుగులో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన కాటమరాయుడు సినిమాకి ఇది హిందీ రీమేక్ అనే ప్రచారం ఉంది. కానీ నిజానికి కాటమరాయుడు సినిమానే తమిళ సినిమా 'వీరమ్'కు తెలుగు రీమేక్. ఇప్పుడు అదే సినిమాని హిందీలో సల్మాన్ ఖాన్ ఫిలింస్ బ్యానర్ పై సల్మాన్ ఖాన్ స్వయంగా నిర్మిస్తూ హీరోగా నటిస్తున్నారు. ఫర్హాద్ సమీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో సల్మాన్ ఖాన్ తో వెంకటేష్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఏప్రిల్ 4వ తేదీన విడుదల కాబోతున్న ఈ సినిమాకి సంబంధించి ఒక ఆసక్తికరమైన వార్త తెరమీదకు వచ్చింది. అదేమిటంటే ఈ సినిమాలో రామ్ చరణ్ కూడా కనిపించబోతున్నాడు.ఈ మధ్య కాలంలో బాలీవుడ్ హీరోలు తెలుగు సినిమాల్లో కనిపించడం... తమిళ హీరోలు... తెలుగు సినిమాల్లో కనిపించడం ఇలా భాషకు సంబంధం లేకుండా ఏ హీరోలు ఇతర హీరోల సినిమాల్లో అతిథి పాత్రలో నటించడానికి ఏమాత్రం వెనకాడడం లేదు.సల్మాన్ ఖాన్ కూడా మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన గాడ్ ఫాదర్ సినిమాలో ఆయన ముఖ్య అనుచరుడి పాత్రలో కనిపించాడు. గాడ్ ఫాదర్ సినిమా సూపర్ హిట్ అయిన సమయంలో రామ్ చరణ్ కూడా తన రుణం తీర్చుకుంటానంటూ అప్పట్లో సల్మాన్ ఖాన్ కు మాటిచ్చాడు. ఈ తరుణంలోనే సల్మాన్ ఖాన్ సినిమాలో రామ్ చరణ్ ఒక స్పెషల్ సాంగ్ లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది.జానీ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్న ఈ సాంగ్ లో సల్మాన్ ఖాన్ వెంకటేష్ పూజా హెగ్డే సహా రామ్ చరణ్ కూడా కనిపించబోతున్నారని తెలుస్తోంది. ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ తేజ క్రేజ్ ఇప్పుడు విశ్వవ్యాప్తమైంది.అలాంటి రామ్ చరణ్ క్రేజ్ తనకి కూడా కలిసి వస్తుందని సల్మాన్ ఖాన్ భావిస్తున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. అయితే ఇందులో నిజా నిజాలు ఎంతవరకు ఉన్నాయ్ అనేది కాలమే నిర్ణయించాలి మరి.

# సూర్య 42" ఊహలకు మించే ఉంటుందా?




ప్రస్తుతం మన సౌత్ ఇండియా సినిమా దగ్గర భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా వస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో స్టార్ హీరో సూర్య హీరోగా నటిస్తున్న చిత్రం కూడా ఒకటి. సూర్య కెరీర్ లో 42వ సినిమాగా దర్శకుడు శివ తెరకెక్కిస్తున్న చిత్రం మాసివ్ బడ్జెట్ తో తెరకెక్కుతుంది. అయితే ఈ భారీ ప్రాజెక్ట్ పై సినీ వర్గాల నుంచి ఇంట్రెస్టింగ్ న్యూస్ తెలుస్తుంది. ఆల్రెడీ ఈ సినిమాపై ఉన్న అంచనాలకి తగ్గట్టు గానే ఇంకా చెప్పాలంటే అంతకు మించే లెవెల్లో సినిమా వస్తుందట.అంతే కాకుండా సినిమాలో చాలా ఆశ్చర్యకర అంశాలు ఉంటాయని. అలాగే సినిమా భారీ స్కేల్ లో చాలా గ్రాండ్ గా ఊహించని లెవెల్లో ఉంటుంది అని అంతేకాకుండా ఇటీవల వచ్చిన పలు బిగ్గెస్ట్ చిత్రాల్లో ఒకటిగా ఇది ఉంటుంది అని అంటున్నారు. అంటే ఓ లార్జర్ దన్ లైఫ్ టైప్ సినిమాల్లో ఒకటిగా ఇది ఉండనుంది అని టాక్. ఆల్రెడీ మోషన్ పోస్టర్ తోనే మేకర్స్ ఎనలేని హైప్ తీసుకొచ్చింది. మరి సినిమా అయితే ఏ లెవెల్లో ఉంటుందో చూడాలి.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్కు వచ్చే లాభాలను
మెంబర్స్కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com